నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 27, జూలై 2023 | 16 పేజీలు





## లోతట్టు ప్రాంతాలపై నిఘా ఉండాలి

క్షేత్ర స్థాయిలో అధికారులంతా పర్యటించాలి
మంత్రి జగదీష్‌రెడ్డి



2లో...



# స్తంభించిన జనజీవనం

- అలుగు పోస్తున్న చెరువులు
- నిలిచిన రాకపోకలు
- దెబ్బతిన్న పత్తి, మిరప
- ముందుకు సాగని వ్యవసాయ పనులు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** వర్షాలు దంచి కొడుతుండడంతో జనజీవనం స్తంభించిపోయింది. ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. వాతావరణ శాఖ తెలంగాణ రాష్ట్రంలోని 8 జిల్లాలను రెడ్ అలర్టుగా ప్రకటించింది. మరో మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందు జాగ్రత్తగా ఈ నెల 26, 27 తేదీల్లో రెండు రోజుల పాటు అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించింది. ఎడతెరపి లేని వర్షాలతో జనం అతలాకుతలం అవుతున్నారు. వారం రోజులుగా కూలీలు పనులకు వెళ్లడం లేదు. ఇళ్లకే పరిమితమయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఎడతెరపి లేని వర్షాలకు ప్రజలను అప్రమత్తం చేశారు. అవసరమైతేనే ఇళ్ల నుండి బయటకు రావాలని వారు సూచిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో చెరువులు జలకళను సంతరించుకున్నాయి. కొన్ని చెరువులు నిండి అలుగు పోస్తుండగా

2లో...





16 లో..

## భీమా..

### రైతన్న కుటుంబానికి భీమా



- కొత్తగా 1042 మందికి అవకాశం
- ఆగస్టు 5తో ముగియనున్న గడువు

చిట్యాల రూరల్, ప్రభాతవార్త : పుడమినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తూ ఆరుగాలం శ్రమించి పొలాల్లో పనిచేసే రైతుల కుటుంబాలకు భరోసానిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమా పథకాన్ని అమలు చేస్తుంది. ఏ కారణం చేతనైనా రైతు మృతి చెందితే వారి కుటుంబానికి నగదు అందించి భరోసానిచ్చేలా ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం 2018లో ప్రారంభించింది. 18 ఏళ్ల నుండి 59 సంవత్సరాల్లోపు ఉన్న రైతులకు భీమాతో ప్రయోజనం చేకూర్చాలని ఈ పథకాన్ని రూపకల్పన చేశారు. భీమా ప్రీమియం సొమ్ములను ప్రభుత్వం భరిస్తూ రైతులకు రూ. 5 లక్షల భీమా పరిహారం అందేలా రూపకల్పన చేశారు. ప్రతి సంవత్సరం రైతులు భీమాను రెన్యువల్ చేసుకోవాల్సి

2లో...

## జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆర్.వి. కర్ణన్



లోకోస్ కన్వర్జెన్సీ యాప్‌లో వివరాల



### పొదుపు సంఘాల సమాచారం..

## హస్తినకు అనుసంధానం


**ప్రభాతవార్త-నల్లగొండ :** ప్రతినెలా కొంత మొత్తాన్ని పొదుపుచేస్తూ మహిళా సంఘాల సభ్యులు అభ్యున్నతి దిశగా అడుగులు వేస్తున్నారు. బ్యాంకర్లు సైతం వారికి రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుతో ఉపాధి దిశగా సాగేలా ప్రోత్సహిస్తున్నారు. కానీ సాంకేతిక వినియోగం అంతంతమాత్రమే.. ఈదిశగా మహిళా స్వయం సహాయక సంఘాలను

2లో...

# స్తంభించిన జనజీవనం

మొదటి పేజీ తరువాయి

మరి కొన్ని చెరువులు నిండుతున్నాయి. వర్షపు నీరు వరద తాకిడి చెరువులకు అధికమైంది. దీంతో చెరువులు జలకళతో ఉట్టిపడుతున్నాయి. ఈ ఏడాది కూడా చెరువుల కింద రెండు పంటలు పండించుకునే అవకాశం రైతులకు వరుణ దేవుడు కల్పిస్తున్నాడు. అక్టోబర్ వరకు వర్షాకాలం ఉన్న నేపథ్యంలో మరికొన్ని వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో చెరువులు పూర్తి స్థాయిలో నిండి తాగు, సాగు నీటి సమస్య తీరనుంది. ఇదిలా ఉండగా నూతనకల్ మండలంలోని గుండ్ల సింగారం కత్వా పొంగి పొర్లుతుంది. అలుగు పోస్తుండడంతో వరద నీరంతా పాలేరుకు చేరుతుంది. గుండ్ల సింగారం ప్రాజెక్టు ఎడమ కాలువకు గండి పడి నీరు పొలాలపైకి ప్రవహిస్తుండడంతో ఇసుక మేట వేసింది. వరి నాట్లు వేయగా దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్త ం చేస్తున్నారు. మరమ్మత్తుల నిమిత్తం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు రైతులు, ప్రజాప్రతినిధులు అంటున్నారు. ప్రాజెక్టు ఎడమ కాలువ మరమ్మత్తులు జరిపిస్తే భవిష్యత్‌లో ఇబ్బందులు తలెత్తవంటున్నారు. గరిడేపల్లి మండలం రాయినిగూడెం చెరువు అలుగు పోస్తుంది. హుజూర్‌నగర్ మండలం వేణుగోపాలపురం, బూరుగడ్డ నల్ల కట్ట చెరువులు నిండిపోయాయి. కోదాడ పట్టణంలో కురిసిన భారీ వర్షానికి పలు వీధులు జలమయమయ్యాయి. బుధవారం మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి పలువురు కౌన్సిలర్లు నిల్వ ఉన్న నీటిని జెసిబి సహాయంతో మళ్లించే చర్యలు చేపట్టారు. మరో మూడు రోజుల పాటు వర్షాలు ఉండడంతో అధికారులు, కౌన్సిలర్లు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. కోదాడ పరిధిలోని లక్ష్మీపురం కాలనీలో వర్షపు నీరు చేరింది. ఇళ్లల్లోకి నీరు చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య తదితరులు బుధవారం లక్ష్మీపురం కాలనీని సందర్శించారు. పరిస్థితిని సమీక్షించిన అనంతర ం విషయాన్ని ఆర్డీవోకు తెలియపరచి తక్షణ చర్యలను చేపట్టాలని సూచించారు. నడిగూడెం మండలంలోని రామాపురం, ఎఖ్లాస్‌ఖాన్‌పేట, శ్రీరంగాపురం తదితర గ్రామాల చెరువులు జలకళను సంతరించుకున్నాయి. మరో రెండు, మూడు రోజులు భారీ వర్షాలు కురిస్తే అలుగు పోసే అవకాశాలు ఉన్నాయి. తుంగతుర్తి మండలంలో భారీ వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. వెలుగుపల్లి నుండి కేశాపురం రహదారిపై అలుగు పోస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దశాబ్ద కాలంగా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అలుగుపై బ్రిడ్జి నిర్మించాలని చేస్తున్న విజ్ఞప్తులు అమలుకు నోచుకోవడం లేదు. సంగం – కోడూరు గ్రామాల మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో అన్నారం – సంగం తదితర గ్రామాల ప్రజలు సూర్యాపేటకు వెళ్లలేకపోతున్నారు. వాగు ఉధృతి తగ్గితే తప్ప రాకపోకలు పునరుద్ధరణ జరుగుతాయి. ప్రతి సంవత్సరం తమకు తిప్పలు తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుంగతుర్తి మండలంలోని పలు గ్రామాల్లో చెరువులు, కుంటలు నిండాయి. జలకళను సంతరించుకున్నాయి. మరో రెండు రోజులు వర్షాలు కురిస్తే అలుగులు పోసే అవకాశాలు ఉన్నాయి. తుంగతుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన పత్తి, మిరప దెబ్బతిన్నది. వర్షాలకు పత్తి మొక్కలు నేలకొరిగాయి. సూర్యాపేట మండలంలోని పలు గ్రామాల్లో చెరువులు నిండాయి. మూసీ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరడంతో సూర్యాపేట మండలంలోని ఆయా గ్రామాల చెరువులు జలకళను సంతరించుకున్నాయి. ఏది ఏమైనప్పటికీ భారీ వర్షాలతో భూగర్భ నీటి మట్టం పెరిగింది. చెరువులు, కుంటల్లో సైతం నీటి మట్టం పెరగడంతో వానాకాలం వ్యవసాయ పనులకు ఢోకా లేదు. వర్షాలు కురుస్తుండడంతో నాట్లు ముందుకు సాగడం లేదు. దుక్కులు దున్ని సిద్ధంగా ఉన్నప్పటికీ వర్షాల కారణంగా నాట్లు వేయడం నిలిపివేశారు. మఠంపల్లి మండలంలోని పలు గ్రామాల చెరువులు నిండి అలుగు పోసేందుకు సిద్ధంగా ఉన్నాయి. జిల్లాలోని 23 మండలాలు, 475 గ్రామాల్లో ఎడతెరిపి లేని వర్షాలకు అంతర్గత రహదారులన్నీ చిత్తడిమయంగా మారాయి. మురుగు కాలువల్లో వరద నీరు ప్రవహిస్తుంది. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో సర్పంచ్‌లు, వైద్య సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు చర్యలు చేపట్టారు. వర్షాలకు కొత్త నీరు చేరడంతో సీజనల్ వ్యాధులు ప్రబలనున్నందున ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నారు. మూడు, నాలుగు రోజుల్లో రైతులు వ్యవసాయ పనులు ముమ్మరం చేయనున్నారు.



# భీమా... రైతన్న కుటుంబానికి ధీమా

మొదటి పేజీ తరువాయి

ఉంటుంది. ఇందుకు వ్యవసాయశాఖ ప్రతి ఏటా ప్రత్యేక కార్యాచరణతో రైతుల పేర్లను నమోదు చేసే ప్రక్రియను చేపడుతుంది. ఈ ఏడాది రైతు భీమా లబ్దిదారుల కోసం ఆగస్టు 5వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించారు.

### ఆగస్టు 5వ తేదీ వరకు నమోదు...

మండలంలోని రైతు భీమాను వర్తింపజేయడానికి 10,305 మంది ధరఖాస్తుల రెన్యువల్ చేయాల్సి ఉంది. అలాగే ఇటీవల భూములు కొనుగోలు చేసి, కొత్తగా పట్టా పాస్ పుస్తకం వచ్చిన వారు మొత్తం 1042 మంది ఉన్నారు. వీరందరూ భీమాలో నమోదు చేసుకునేందుకు అర్హులై ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. 59 సంవత్సరాలు దాటిన వారు సుమారు 4842 మందికి పైగా రైతులు భీమా నుండి అనర్హత పొందనున్నారు. కొత్త రైతుల పేర్లు నమోదు చేయడంతో పాటు రెన్యువల్ కోసం ఆగస్టు 5వ తేదీ వరకు అవకాశం కల్పించారు. ధరఖాస్తుతో పాటు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను ఏఈవోలకు ఇవ్వాల్సి ఉంటుంది. ధరఖాస్తు పత్రంపై రైతు సెల్ నెంబర్‌ను రాస్తే నమోదు సమయంలో ఏదైనా సందేహాలొస్తే రైతును అడిగి నివృత్తి చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కొత్త పాస్ పుస్తకం ఇంకా రాని వారు తహసీల్దార్ డిజిటల్ సంతకంతో కూడిన పాస్‌బుక్ జిరాక్స్‌తో నమోదు చేసుకోవచ్చు. ఇప్పటికే రైతు భీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డుల్లో, నామిని వివరాలలో ఏదైనా మార్పులు చేసుకోవడానికి ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం కల్పించారు.

### 59 ఏళ్లు దాటితే తొలగినట్లే....!

ఈ పథకం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు ఆయా మండలాల్లోని 18-59 ఏళ్ల రైతులు నమోదై ఉన్నారు. ఈ ఏడాది 59 సంవత్సరాలు దాటిన వారి పేర్లు భీమా నుండి తొలగిపోనున్నాయి. 14.08,1964 నుండి 14.08. 2005 మధ్య సమయంలో జన్మించిన వారికి అవకాశం ఉంది. ఒక గుంట భూమి ఉన్న రైతులు సైతం ఈ పథకానికి అర్హులు. ఒక్కో రైతు పేరిట రూ. 3,556ల చొప్పున జీవిత భీమా సంస్థ(ఎల్ఐసి)కి ప్రభుత్వం చెల్లిస్తుంది.

### మండలంలో గతేడాది రూ. చెల్లింపు...

2022 ఆగస్టు 14 నుండి 2023 జూన్ 21వ తేదీ వరకు 37 మంది రైతులు మృతి చెందారు. ఇందులో 32 మందికి భీమా పరిహారం కింద రూ. 1.60 కోట్లు మృతి చెందిన రైతు కుటుంబ సభ్యులకు చెల్లించారు. ఇంకా ఐదుగురు రైతులకు సంబంధించిన భీమా నగదు పెండింగ్‌లో ఉన్నాయి.

### అర్హులైన అందరినీ భీమా పథకంలో చేర్పిస్తాం:

**పగిడిమర్రి గిరిబాబు, ఏవో**



మండలంలో భీమా ధరఖాస్తులను ఆగస్టు 5వ తేదీ వరకు రైతువేదికల వద్ద ఏఈవోలకు ఇవ్వాలి. ధరఖాస్తుల్లో పూర్తి వివరాలు నమోదు చేయాలి. ఈ ఏడాది కొత్తగా పట్టాదార్ పాస్‌బుక్ పొందిన రైతులు కూడా భీమా కోసం ధరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన అందరినీ భీమా పథకంలో చేర్పించి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాం.

# పొదుపు సంఘాల సమాచారం..

# హస్తినకు అనుసంధానం

మొదటి పేజీ తరువాయి

ముందుకు నడిపించేందుకు ప్రత్యేకంగా లోకోస్ యాప్ వినియోగిస్తున్నారు. తాజాగా లోకోస్ కన్వర్జెన్సీ యాప్‌ను తీసుకొచ్చారు. పొదుపు సంఘాలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని లోకోస్ యాప్‌లో నిక్షిప్తం చేయాలని కేంద్రం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. ఈయాప్ పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించడంతో అధికార యంత్రాంగం ఆదేశాలతో క్షేత్రస్థాయి సిబ్బంది ఇప్పటికే ప్రక్రియ చేపట్టారు. సంఘంలో చేరిన తర్వాత ఆర్థిక ప్రగతి, తీసుకున్న రుణాలు, వాయిదాల చెల్లింపులు, చెల్లించిన వడ్డీ, స్త్రీనిధి రుణాలు, కొనసాగిస్తున్న వ్యాపారం, లాభాలు తదితర వివరాలు సభ్యురాలి వారీగా యాప్‌లో నమోదు చేస్తున్నారు. దీనిద్వారా క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలకు సంబంధించిన సమాచారం ఢిల్లీకి అనుసంధానం అవుతుంది. ఉన్నతాధికారులు కార్యాలయం నుంచే ఏసంఘం సమాచారమైనా ఇట్టేతెలుసుకునే అవకాశం ఏర్పడుతుంది. వారి కార్యాకలాపాలపై ఆరాతీసే అవకాశం క్లిక్‌మనిపించే దూరంలో ఉంటుంది.

**సత్వర నిర్ణయాలకు అవకాశం..**

ఇప్పటికే అమల్లో ఉన్న లోకోస్ యాప్‌నకు తోడుగా లోకోస్ కన్వర్జెన్సీ యాప్‌ను తాజాగా తీసుకొచ్చారు. పొదుపు సంఘం సభ్యురాలికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నవీకరణే లక్ష్యంగా దీన్ని రూపొందించారు. ఆధార్, సెల్ నంబర్, బ్యాంకు ఖాతా వివరాల్లో ఏమైనా మార్పులు ఉంటే వెంటనే ఇందులో నమోదు చేస్తున్నారు. సభ్యురాలు ప్రస్తుతం గ్రూపులో కొనసాగకపోతే అందుకు కారణాలను నమోదు చేయాల్సి ఉంటుంది. వలస వెళ్లినా, ఇతర గ్రూపుల్లో చేరినా సదరు వివరాలను పొందుపరుస్తున్నారు. ఒక వేళ పొదుపు చేయలేని పరిస్థితిలో బృందం నుంచి వైదొలిగితే అసమాచారాన్ని కూడా లోకోస్ కన్వెర్జెన్సీ యాప్ ద్వారా సేకరిస్తున్నారు. తద్వారా అన్ని వివరాలు ఇట్టే తెలిసిపోతాయి. దీనిద్వారా సంఘాల అభ్యున్నతికి సత్వర నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది.

**నేరుగా ప్రయోజనాలు..**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను నేరుగా లబ్ధిదారులకు చేర్చడమే లక్ష్యంగా కేంద్రం పలు నిర్ణయాలు తీసుకుంటోంది. గ్రామ పంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు, రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ఇలాగే జమ చేస్తున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ రాయితీకి ఇచ్చే విధానాన్ని అమలు చేయనున్నారు. జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) ద్వారా మహిళాభ్యున్నతికి కేటాయించే నిధులను సైతం లోకోస్, లోకోస్ కన్వర్జెన్సీ యాప్‌ల పరిధిలోకి తీసుకు వచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

**నమోదు ప్రక్రియ కొనసాగిస్తోంది..**

మహిళా సంఘాలకు సంబంధించిన సమగ్ర సమాచారం లోకోస్‌తో పాటు తాజాగా వచ్చిన లోకోస్ కన్వర్జెన్సీ యాప్‌లో నిక్షిప్తం చేయాలన్న సెర్ప్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం. సభ్యులకు సంబంధించిన ఆధార్, ఫోటోలు, బ్యాంకు ఖాతాల వివరాలను సేకరించి నమోదు ప్రక్రియను చేపట్టాం. సంఘాలకు సంబంధించిన వివరాలను నమోదు చేయడం ద్వారా పారదర్శకత పెరుగుతదని అధికారులు చెబుతున్నారు.

# లోతట్టు ప్రాంతాలపై నిఘా ఉండాలి

## క్షేత్ర స్థాయిలో అధికారులంతా పర్యటించాలి

### మంత్రి జగదీష్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం నిబద్ధతతో కలిసి పనిచేస్తూ పటిష్ట చర్యలు చేపట్టాలని, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, క్షేత్ర స్థాయిలో అధికారులంతా పర్యటించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతక ండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం రాత్రి నిర్వహించిన వెబ్ ఎక్స్‌లో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, వెంకటరెడ్డిలతో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు పడనున్నందున ప్రజలు ప్రయాణాలు రద్దు చేసుకోవాలని, ఎలాంటి నష్టం వాటిల్లకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో శిథిల భవనాలు, పాఠశాల భవనాలను ఇప్పటికే గుర్తించినట్లు ప్రజలు, విద్యార్థులు భవనాల వైపు వెళ్లకుండా చూడాలన్నారు. కాజ్‌వేల వద్ద నీటి ఉధృతి ఎక్కువగా ఉన్నందున బారికేడ్స్ ఏర్పాటు చేసి పోలీసులను అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తడిసిన పాత మట్టి ఇళ్ల విషయంలో మున్సిపల్, గ్రామపంచాయితీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయాణికులు రెండు రోజులు ప్రయాణాలు బంద్ చేసుకోవాలన్నారు. విద్యుత్ విషయంలో ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. నిండిన చెరువుల్లో నీరు వెంటనే దిగువకు వదలాలని ఇరిగేషన్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. విద్యుత్, ఇరిగేషన్, రెవిన్యూ, పోలీస్, మెడికల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలోని ఏఏ గ్రామాల్లో వర్షపు వరద నీరు వచ్చే అవకాశం ఉందో మంత్రి వివరిస్తూ ఆయా ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండలాల వారీగా సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఉత్తమ్ కుమార్‌రెడ్డి పార్టీ మారుతున్నారంటూ దుష్ప్రచారం తగదు

## ఉత్తమ్ మీద దుష్ప్రచారం అధికార పార్టీ మైండ్‌గేమ్

తిప్పర్తి, జూలై 26, (ప్రభాతవార్త): మాజీ టిపిసిసి అధ్యక్షులు నల్లగొండ లోక్‌సభ సభ్యుడు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారని దుష్ప్రచారం చేయడం మంచిది కాదని నల్లగొండ డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి అన్నారు. రక్షణ శాఖలో నిర్వహిస్తున్న ఉన్నత ఉద్యోగం త్యాగం చేసి ప్రజాసేవ కొరకు రాజకీయాలలో అడుగుపెట్టినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొన సాగుతున్న సైనికుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని అన్నారు. పోటీ చేసిన ప్రథమ పర్యాయం ఓడిపోయినప్పటికీ ప్రజాక్షేత్రంలో లేని నిలిచి 5 పర్యాయాలు శాసన సభ్యునిగా ప్రస్తుతము నల్లగొండ లోక్‌సభ సభ్యునిగా విజయాలు సాధించి కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాలుగా సేవ చేస్తున్న నాయకుడిని పట్ల ఊహాగానాలు వ్యాప్తి చేయడం అనైతిక చర్య అన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే అతి తక్కువ స్థానాలు వచ్చిన సమయంలో కూడా ఒక జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాలు కాంగ్రెస్ పార్టీ



గెలుచుకోవడం, భారతదేశంలోనే కేవలం నల్లగొండజిల్లాలో మాత్రమే. వ్యక్తిగతంగా నాయకుల పైన దుష్ప్ర చారం చేస్తూ రాజకీయాలను కలుషితం చేస్తున్న దుర్మార్గ చర్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, ఖండిస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీలు ఎటువంటి కుయుక్తులు ఆడు తున్న పడినప్పటికి రానున్న ఎన్నికలలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు అందరూ ఐకమత్యంగా వ్యవహరించి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మట్టి కరిపించడం ఖాయమన్నారు.

# సమ్మెలో సిబ్బంది.. చెత్త సేకరణకు సర్పంచ్

చిట్యాల రూరల్, జూలై 26 ప్రభాతవార్త



గ్రామపంచాయితీ సిబ్బంది, కార్మికులు సమ్మెలో ఉండడంతో చెత్త సేకరణకు సర్పంచ్ నడుం బిగించిన వైనమిది. నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామపంచాయితీ సిబ్బంది 21 రోజులుగా సమ్మెలో ఉండడంతో గ్రామంలోని వీధులు, ఇళ్లలో చెత్త పేరుకుపోయింది. చెత్త తీసుకెళ్లేందుకు ట్రాక్టర్ రావడం లేదంటూ ప్రజల నుండి ఒత్తిడి పెరగడంతో బుధవారం సేకరణకు సర్పంచ్ కక్కిరేణి బొందయ్య నడుం బిగించారు. ట్రాక్టర్‌ను స్వయంగా నడుపుతూ వీధుల గుండా వెళ్లి చెత్త సేకరించారు. సేకరించిన చెత్తను గ్రామ శివారులోని డంపింగ్ యార్డుకు తరలించారు.

# గ్రామపంచాయితీ కార్మికుల నిరసన

కోదాడ టౌన్, జూలై 26 ప్రభాతవార్త



సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు గత 21 రోజులుగా సమ్మె చేస్తున్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయితీ కార్మికులు వర్షంలో సైతం భోజనం చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ కార్మికుల సమ్మెనుద్దేశించి మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. మున్సిపల్ కార్మికుల్లాగా జిపి కార్మికులకు కూడా రూ. 19500 వేతనాలు చెల్లించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద భీమా సౌకర్యాలను కల్పించాలన్నారు. నేడు నిర్వహించతలపెట్టిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్తయ్య, శంకర్, వెంకటేశ్వర్లు, లింగయ్య, కొండలు, ఉష, స్వాతి, రామనాయుడు, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణేతర వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత సాహు మహారాజ్‌దే

హాలియా, ప్రభాతవార్త, జూలై 26:



బ్రాహ్మణేతర వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత ఛత్రపతి సాహు మహారాజ్‌దేనని బహుజన సమాజ్ పార్టీ సాగర్ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ అదిమళ్ల వెంకటేష్ అన్నారు. బుధవారం అనుముల మండల బీఎస్పీ ఆధ్వర్యంలో హాలియాలోని పార్టీ కార్యాలయంలో ఛత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనాడే పేద వర్గాల కోసం ఎంతో కృషి చేసిన గొప్ప మహానాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు తంగెళ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బత్తుల ప్రసాద్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, మహిళా కన్వీనర్ బైరాగి విజయ, కుక్కమూడి ముత్యాలు, వలికి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారునికి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, జూలై 26 ప్రభాతవార్త



తన నైపుణ్యంతో బొమ్మలను, చేతిరాతలను అద్భుతంగా వ్రాసే కళాకారులకు ఎటువంటి ఆపద వచ్చినా నేనున్నాని భరోసా కల్పిస్తూ ఆర్టిస్ట్ కళాకారులకు ఎల్లప్పుడూ చేదోడువాదోడుగా ఉంటానని భారతీయ జనతాపార్టీ నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు అన్నారు. నార్కట్‌పల్లికి చెందిన వెంకట్ ఆర్ట్స్ కళాకారుడు చింత వెంకట్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగి అనారోగ్యంతో ఇంటివద్దనే ఉంటున్న ఆయనను పల్లపు బుద్ధుడు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ఆయనకు తన వంతుగా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో శ్రీను ఆర్ట్స్, సుధా ఆర్ట్స్, మదన్ ఆర్ట్స్, భీమా ఆర్ట్స్, స్వామి ఆర్ట్స్, నరేష్ ఆర్ట్స్ మరియు కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు కొత్త సభ్యత్వాలు ఇవ్వాలని వినతి

దేవరకొండ,26,జూలై,ప్రభాతవార్త:



మత్స్యకారులకు మత్స్యశాఖ నుండి కొత్త సభ్యత్వాలు ఇవ్వాలని దేవరకొండ మత్స్య సహకార సంఘం నాయకులు బుధవారం నల్లగొండలోని మత్స్యశాఖ కార్యాలయంలో జిల్లా అధికారి ప్రసాద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7నెలలు కావస్తున్నా మత్స్యకారులకు కొత్త సభ్యత్వాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ,నష్టం జరిగేవిదంగా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ఇది తగదని, వెంటనే కొత్త సభ్యత్వాలు ఇవ్వాలని ,సొసైటీకి ,ప్రతి సభ్యుడికి,ప్రతి గడపకి తెలంగాణ రాష్ట్రం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేవిదంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చినవారిలో రాసమల్ల నాగయ్య, రెడ్డి శంకర్, తూటిపల్లి శ్రీనివాస్, శ్రీను, తదితరులు ఉన్నారు.

# ఎంపీ కోమటిరెడ్డిపై తప్పుడు విమర్శలు మానుకోవాలి

చిట్యాల రూరల్, జూలై 26 ప్రభాతవార్త



భువనగిరి పార్లమెంట్ సభ్యులు, టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తప్పుడు విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్ అన్నారు. ఎంపి వెంకటరెడ్డిపై విమర్శలు మానుకోకపోతే గ్రామాల్లో తిరగకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తగిన బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ బిఆర్ ఎస్‌కు అనుకూలంగా పనిచేసిన మీరు వెంకటరెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. వ్యక్తులను నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పనిచేయలేదన్నారు. స్వార్థం కోసం బిఆర్ఎస్ పార్టీలో చేరిన అనిల్‌కుమార్‌రెడ్డి వలన కాంగ్రెస్ పార్టీకి వచ్చే నష్టమేమీ లేదన్నారు. ఇలాంటి నాయకులను పట్టించుకోకుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమిష్టిగా పనిచేస్తే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# లింగారెడ్డికి నివాళులు అర్పించిన ఉషయ్య

నార్కట్‌పల్లి, జూలై 26 ప్రభాతవార్త



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుజ్జుల లింగారెడ్డి అకాల మరణం చెందగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు యెల్లెందుల కిట్టు, చిక్కుళ్ళ శివ, మేడి రమేశ్, వడ్డె శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల మధు, రామ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శ్రీపతి గణేష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

చిట్యాల, జూలై 26 ప్రభాతవార్త

గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు చిట్యాల పురపాలిక పరిధిలోని 10వ వార్డులో దిగోట్ల భిక్షంకు చెందిన ఇళ్ల ప్రహరీ గోడ కూలిపోయింది. బుధవారం బిజెపి జిల్లా నాయకులు చికిలంమెట్ల అశోక్ కూలిన గోడను పరిశీలించి మాట్లాడారు. వర్షాలకు కూలిపోయిన ఇళ్లను అధికారులు వెంటనే గుర్తించి ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.



# స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో నేత్రదానం




కోదాడ రూరల్, జూలై 26 (ప్రభాతవార్త)

నేత్రదానం వలన కంటి చూపు కోల్పోయిన కొందరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని కోదాడ స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాస రావు అన్నారు. బుధవారం కోదాడ పరిధిలోని లక్ష్మీపురం కాలనీకి చెందిన వంగవీటి చక్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ వారి నివాసంలో మృతి చెందింది. వెంటనే విషయం తెలుసుకున్న స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు సభ్యులు వారి కుటుంబ సభ్యుల నేత్రాలను చూపు లేని వారికి దానం చేయా లని కోరారు. వారి కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు ఖమ్మం నేత్ర నిధి వారికి సమాచారం అందించి చక్రమ్మ నేత్రాలను సూకరించారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ నేత్రదానంపై అపోహలు వీడి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. దేశంలో ఎంతో మంది కంటి చూపు లేకుండా బాధపడుతున్నారని మరణం అనం తరం నేత్రదానం వలన కంటి చూపు కోల్పోయిన వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు జాయింట్ సెక్రటరీ యాదా సుధాకర్, ట్రస్టు సభ్యులు పుల్లకందం సాంబశివరావు, జగిని ప్రసాద్, కుటుంబ సభ్యులు వంగవేటి ప్రసాద్, పుల్లయ్య, అర్వపల్లి పుష్పావతి, వంగవేటి వెంకటనారాయణ, సత్యనారాయణ, కందిబండ నాగేశ్వర రావు, అర్వపల్లి నాగేందర్, వంగవేటి నాని, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## ఎడతెరుపు లేని వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కోదాడ టౌన్, జూలై 26 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలోని 27, 33 వార్డులను కలుపుకుని ఉన్న ఎర్రకుంట వాగు బ్రిడ్జికి కొట్టుకువచ్చిన గుర్రపు డెక్క, సిల్ట్‌ను జెసిబి సహాయంతో తొలగించే పనులను అనంత గిరి రోడ్డులోని పెట్రోల్ బంక్ దగ్గర ఉన్నటువంటి గూనలలో ఇరుక్కు పోయిన చెత్త చెదారం తొలగించే పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ దగ్గర ఉండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణశాఖ వారి సమాచారం ప్రకారం మరో రెండు, మూడు రోజులు కూడా ఇలానే భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి విప త్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు ఇబ్బంది జరగకుండా సమస్యలు ఎదురు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మున్సిపల్ శాఖ వారిని 83744 50353 నెంబర్‌లో సంప్రదించాలని, తప్పనిసరి అయితే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎస్‌కె షాబుద్దీన్, మాజీ కౌన్సిలర్ ఎండి ఉద్దండు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికుల శ్రమదానం

నడిగూడెం, జూలై 26 (ప్రభాతవార్త)



సమస్యలు పరిష్కరించాలని పారిశుధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 21 రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా బుధవారం శ్రమదానం చేప ట్టారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ పరిసరాలను శుభ్రం చేశారు. హరితహారం మొక్కల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు చిమట నాగరాజు, వెంకన్న, వెంకట్రాములు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లు పొందాలి

మునగాల, జూలై 26 (ప్రభాతవార్త)

2023 – 24 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియెట్‌లో ప్రవేశాలకు ఆగస్టు 10వ తేదీలోగా ఆసక్తి గల అభ్యా సకులు ప్రవేశాలు పొందాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డి. సీతారామరాజు బుధ వారం ఒక ప్రకటనలో కోరారు. ఆలస్య రుసుముతో ఆగస్టు 31 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## అమరవీరుల త్యాగమే కార్గిల్ విజయ్ దివస్

కోదాడ టౌన్, జూలై 26 (ప్రభాతవార్త)



దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడిన అమరవీరుల త్యాగ ఫలితంగానే నేడు కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటున్నామని పలు వురు వాసవి యూత్ క్లబ్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న కల్నల్ సంతోష్‌బాబు, నాయక్ గోపయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐవిఏ కార్యాలయంలో దేశం పట్ల సైనికుల పట్ల వాసవి యూత్ క్లబ్ సభ్యులకు వారికున్న గౌరవానికి నిదర్శనంగా విశిష్ట సేవలు అందించి మాజీ సైనికులకు ఐవిఏ స్టేట్ ప్రెసిడెంట్ విజ్జిని రవీందర్‌రావు, అర్జున అవార్డు పొందిన స్టేట్ కోఆర్డినేటర్ గుండా మధుసూదన్ చౌదరి, మాజీ సైనికులకు వాసవి యూత్ క్లబ్ రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్, మెమొంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు బెలిదె భరత్‌కుమార్, సెక్రటరీ ఉప్పల నవీన్, కోశాధికారి యాదా కిరణ్, జోన్ చైర్మన్ బండారు శ్రీనివాసరావు, వల్లా లక్ష్మీనర్సయ్య, భరత్‌చంద్ర, అనంత చక్రవర్తి, పైడిమర్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం, జూలై 26 (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. చాలీ చాలని వేతనాలతో దశాబ్దాల తరబడి పనిచేస్తున్నందున వారి సర్వీస్‌ను క్రమ బద్ధీకరించి వేతనాలను పెంచాలని కోరారు. గత నెల రోజులుగా దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలను పెంచాలన్నారు. వయస్సు మీద పడుతున్న నేపథ్యంలో సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని కోరారు.

## కలెక్టర్ ఆదేశంతో బిసి కాలనీలో భగీరథ నీళ్లు సరఫరా

అనంతగిరి, జూలై 26 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని బిసి కాలనీలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా జరగడం లేదని స్థానిక సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాధు చేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను వెంటనే మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మిషన్ భగీరథ అధికారులు మండల కేంద్రంలోని బిసి కాలనీలో నీటి సమస్యలను గుర్తించి మిషన్ భగీరథ నీటిని విడుదల చేశారు. నీటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి పరిష్కరించిన ందుకు గానున కలెక్టర్‌కు సర్పంచ్ వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయశ్రీ, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, మిషన్ భగీరథ డీఈ దేవభిక్షం, ఏఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్లను తిరిగి నియమించాలి

నడిగూడెం, జూలై 26 (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలల్లో తొలగించిన స్కావెంజర్లను తిరిగి నియమించాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ కోరారు. గ్రామపంచాయితీ కార్మి కులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో పారిశుధ్య పనులు స్తంభించి పోయాయన్నారు. వర్షాలు కురుస్తుండడంతో పారిశుధ్య పనులు తీవ్ర వేశాయన్నారు. 2021లో ప్రభుత్వం స్కావెంజర్లను తొలగించిందన్నారు. నాటి నుండి గ్రామపంచాయితీ పారిశుధ్య కార్మికులే ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం కార్మికులు సమ్మెలో ఉండడంతో పాఠశాలల్లో పారిశుధ్య పనులు నిలిచిపోయాయన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ చూపి తిరిగి స్కావెంజర్లను నియమించాలని సతీష్ డిమాండ్ చేశారు.

## లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి

కోదాడ టౌన్, జూలై 26 (ప్రభాతవార్త)

గత నాలుగు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన జలమయమైన లోతట్టు ప్రాంతాల్లో అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎగువ ప్రాంతాల నుండి దిగువ ప్రాతాలకు వర్షపు నీరు చేరి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయని చెప్పారు. దాంతో ఈ ప్రాంతాల్లో ఎక్కువగా నివసించే పేదల ఇండ్లు, గోడలు దెబ్బతిని వారి ప్రాణాలకు హాని కలిగే ప్రమాదం పొంచి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు అలాగే నిలిచి ఉటే దోమలు పెరిగి అవి కుట్టడం వలన డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నదని తెలిపారు. అధికారులు తక్షణమే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని కోరారు.

## వర్షానికి కూలిన ఇల్లు

హాలియా, (ప్రభాతవార్త). జూలై 26:

గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల దాటికి అనుముల మండలం హజారీగూడెం గ్రామానికి చెందిన ఏర్పుల ధనలక్ష్మి రేకులతో కూడిన ఇల్లు కూలిపోయింది. రోజు వారి కూలీ పని చేసే తను ఇల్లు కూలిపోవడంతో నిరాశ్రయులుగా మారి రోడ్డున పడ్డామని వాపోయింది. ప్రభుత్వం తనపకు నష్టపరిహారం ఇప్పించి గృహలక్ష్మి పథకంలో ఇల్లు నిర్మించుకొనుటకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితురాలు ఏర్పుల ధనలక్ష్మి బుధవారం అనుముల తహసీల్దార్ మంగాకు వినతి పత్రాన్ని అందజేశారు. బాధితుని అన్ని విధాల ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన

నార్కట్‌పల్లి, జూలై 26 ప్రభాతవార్త



మండలంలోని యల్లారెడ్డిగూడెం శ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్నదాన ట్రస్ట్ మరియు వృద్ధాశ్రమంలో మంగళవారం శ్రావణ మాసం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకములు మరియు కుకుంమార్చనలు నిర్వహించారు. హైద్రాబాదునుండి వచ్చిన అమ్మవారి భక్తబృందం 50 మంది మహిళలు, మండలానికి చెందిన మహిళా భక్తులు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు రంగ శేఖర్ గౌరవాధ్యక్షులు మీలా సోమయ్య, ప్రధాన కార్యదర్శి రంగా కృష్ణయ్య, ఉపాధ్యక్షులు యాద శ్రీనివాస్, కోశాధికారి పసునూరి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో నల్లగొండ శ్రీనివాస్, దాచెపల్లి రవి , ట్రస్ట్ సభ్యులు , వృద్ధాశ్రమం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి రైతులు పరేషాన్

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ మండల కేంద్రంలోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు పత్తి విస్తారంగా సాగు చేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నల్లరేగడి భూములలో పత్తి మొలకలు వర్షపు నీరు ఎక్కువై పత్తి మొలకలు కుళ్లిపోతున్నాయని మండలంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల కేంద్రంతోపాటు మండలంలోని చెరువులో కుంటలు నిండి ముత్తడి పోతున్నాయి.

## రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి

మోటకొండూర్ ప్రభాతవార్త:

మండలంలోని రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సుబ్బారి సుజాత మండల రైతులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు జూన్ 18లోపు పట్టా పాస్ పుస్తకములు వచ్చిన రైతులు ఇప్పటివరకు రైతు బీమా దరఖాస్తు చేసుకునేవారు వెంటనే రైతులందరూ రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతు బీమా దరఖాస్తు చివరి తేదీ ఆగస్టు 5 వరకు అని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర్ శర్మ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రానికి చెందిన చలివేదుల రాజేశ్వర్ శర్మ యాదాద్రి భువనగిరి జిల్లా ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి కీర్తి అమలేశ్వర శర్మ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో జరిగిన ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం సమావేశంలో నూతన యాదాద్రి జిల్లా అధ్యక్షునిగా చలివేదుల రాజేశ్వర శర్మని ఎన్నుకున్నారు. అధికారికంగా 28వ తేదీన జరిగే ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ప్రకటన జరుగుతుంది. 28వ తేదీన సూర్యాపేటలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి అర్చక బంధువులు అందరూ కూడా తప్పనిసరి సాంప్రదాయ వస్త్రాలు ధరించి రావలసినదిగా రాష్ట్ర సంఘం పిలుపునిచ్చింది. అర్చకులు అందరూ తప్పనిసరిగా రావాలని కోరారు.

## వల్లకాటి ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ

రాజాపేట ప్రభాతవార్త:

స్వాతి నక్షత్రం సందర్భంగా యాదగిరిగుట్ట గిరిప్రదక్షణలో భాగంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞ నామ సంకీర్తన చేశారు. రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన వల్లకాటి సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. శ్రీరామ్ మూర్తి, రాయగిరి అంజయ్య, పెద్దగాని శ్రీనివాసులు, గంగు సత్తిరెడ్డి, మెరుగు మధు భాస్కరు, రాయగిరి భక్త బృందం, జనగామ ప్రమీలమ్మ, భక్త బృందం, స్థానిక మహిళమణులు పాల్గొన్నారు.

# వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

కొండమల్లేపల్లి, జులై 26 ప్రభాతవార్త

వరుసగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండల వ్యాప్తంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వీరబాబు సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ గ్రామాల్లోని పాత ఇండ్లలో ఎవరూ ఉండొద్దని గోడలు తడిసి కప్పులు కూలిపోయే ప్రమాదం ఉందని అన్నారు. తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకకూడదని అన్నారు. వర్షం వస్తున్న సమయంలో బయటకు వెళ్లొద్దని, వాహనాలను రోడ్లపై అతివేగంగా ప్రయాణించడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారుల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని దీంతోరోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని, జలుబు, జ్వరాల బారిన పడకుండా కాపాడుకోవచ్చని అన్నారు.



### రోజంతా ముసురుతో ప్రజలకు ఇబ్బందులు...

మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా ముసురు వర్షం కురుస్తుంది. రెండు రోజులుగా కురుస్తున్న చిరు జల్లుల కారణంగా ప్రజలు, ప్రయాణీకులు, ఉద్యోగులు, విద్యా ర్థులు, చిరు వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కారణంగా పంట పొలాలు, రోడ్లు కుంటల్లో వరదనీరు వచ్చి చేరింది. మండల కేంద్రానికి గ్రామాలకు రాకపోకలు దీంతో ప్రజలు, ప్రయాణీకులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## చిరుమర్రి రమణయ్యకు మాతృ వియోగం, పలువురి పరామర్శ

వేములపల్లి, జులై 26 ప్రభాతవార్త

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చిరుమర్రి రమణయ్య మాతృమూర్తి చిరుమ ర్రి దేవకమ్మ(90) గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎంఎల్ఏ నల్లమోతు భాస్కర్ రావు తనయుడు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిదార్థ స్థానిక నాయకులతో కలిసి దేవకమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈక్యాక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, సర్పంచులు చిర్ర మల్లయ్య యాదవ్, మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్, సహకార సంఘం ఛైర్మన్ నక్కా శేఖర్, బిఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్, సహకార సంఘం మాజీ ఛైర్మన్ కాట్రగడ్డ రాజగోపాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

### చిరుమర్తి రమణయ్యను పరామర్శించిన బిఎల్ఆర్..

వేములపల్లి శెట్టిపాలెం గ్రామానికి చెందిన చిరుమ ర్రి దేవకమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సామాజికవేత్త మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి





కృష్ణయ్య తమ్మడబోయిన అర్జున్ రావు,ఎల్లారెడ్డి, పుట్టల కృపయ్య, నాగవెల్లి మధు, రేగట్టె రవీందర్ రెడ్డి, మాలి కాంతారెడ్డి, పల్లా వెంకటయ్యతోపాటు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మారని విద్యుత్ అధికారుల పనితీరుతో రైతుల పరేషాన్

### వారం రోజుల నుంచి విద్యుత్ సరఫరా కట్

మాడ్గులపల్లి, జులై 26 ప్రభాతవార్త

వానకాలం సీజన్ ప్రారంభమై మాసం రోజులు గడిచిపోయినప ్పటికీ వరుణ దేవుడు కరుణించకోవడంతో ఆందోళన చెందుతున్న రైతులకు మూలిగే నక్కమీద తాటికాయపడ్డ చందంగా మారింది. విద్యుత్ అధికారుల పనితీరు మాడ్గులపల్లి మండలం సీత్యాతండా విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని మంగాపురం ఫీడర్ ఛానల్‌ఖు వెళ్లే విద్యుత్ తీగలపై బొమ్మకల్లు సమీపంలో తాటి మట్టపడడంతో విద్యుత్ తీగలు తెగి నేలమీదపడ్డాయి. గమనించిన రైతులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కరెంటు తీగలు తెగిపడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తెగిపడిన విద్యుత్ తీగలను సరిచేసి విద్యుత్ సరఫరా చేయాలని రైతులు విద్యుత్ సిబ్బంది ప్రాధేయ పడినప్పటికి నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బొమ్మ కల్లు గ్రామానికి చెందిన రైతు మాచర్ల సైదులు పోయిందన్నారు.





బోరు బావుల సహాయంతో సాగుచేసిన నారుమళ్లు ముదిరిపోకుండా నాట్లు వేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పం దించి తెగిపడిన విద్యుత్ తీగలను మరమ్మత్తులు చేపట్టి విద్యుత్ సరఫరా చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## మాడ్గులపల్లిలో మోడల్ స్కూల్, సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేయాలి

మాడ్గులపల్లి, జులై 26 ప్రభాతవార్త

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంఘర్షణ సైకిల్ యాత్ర బుధవారం సాయంత్రం మాడ్గులపల్లి మండల కేంద్రానికి చేరుకోగా ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలపడం జరిగింది. ఈసందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ కుక్కడం కెజిబివిలో లెక్చరర్ పోస్టులను పూర్తిస్థాయిలో నిర్మించాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం, స్నాక్స్ పోషకాహారం అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని ఈనెల 31న జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. నూతన మండలం ఏర్పడి 7ఏండ్లు అయినా ఇంతవరకు మోడల్ స్కూల్, హాస్టల్ లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే మండల కేంద్రంలో సంక్షేమ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శులు సైదానాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకటేశ్, రమేష్, జగన్, వీరన్న, సంపత్, సాయి చందు,



నవదీప్ పాల్గొంటున్న యాత్ర బృందానికి మండల కేంద్రంలో స్వాగతం పలికిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్, సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను, మండల నాయకులు మల్లారెడ్డి, కొడదల రాజశేఖర్, తల్లమల్ల సంపత్, చింటు, నాగయ్య, కోటేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల ఎంపిడివో ఆఫీస్ ముందు ధర్నా

## మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి : సిఐటియు



తిప్పర్తి, జూలై 26, ప్రభాతవార్త

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కనీస వేతనం జీ.వో నెం. 60 ప్రకారం రూ.19500 నిర్ణయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల 21వ రోజు సమ్మె సందర్భంగా తిప్పర్తి మండలం ఎంపిడిఓ ఆఫీస్ ముందు గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి మద్దతు ఇవ్వడం జరిగింది. సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించి 11వ పిఆర్‌సి నిర్ణయించిన మినిమం బేసిక్స్ వేతనంగా చెల్లించాలని అన్నారు. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని ప్రమాధ భీమా పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాదభీమా సౌకర్యాలు కల్పించాలని ప్రమాదం జరిగి మరణించిన కార్మికుని కుటుంబానికి రూ.10లక్షల నష్ట పర్యా రాన్ని ప్రభుత్వం చెల్లించాలన్నారు. ఈ సంద ర్భంగా సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ మాట్లాడుతూ 21 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నేడు జులై 27వ తేదిన జెఎసి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరుగు ధర్నాకు గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జచిన వెంకులు, రాష్ట్ర కమిటి సభ్యులు కత్తుల లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు గండమళ్ళ రాములు, తెలంగాణ గ్రామపంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, మరియమ్మ, పీరయ్య, పరమేష్, వెంకన్న, చిట్టిమల్ల భిక్షం, దుప్పలపల్లి చంద్రయ్య, కాసాని సైదులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# 2024లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

## ....నేనావత్ బాలునాయక్



దేవరకొండ,26,జులై,ప్రభాతవార్త:

వచ్చే 2024 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ,దేవరకొండ మాజి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొర్రతండా గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న గుడ్డిలచ్చతండాకు చెందిన 70కుటుంబాలు బిఆర్‌ఎస్ పార్టీనుండి బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ కన్యా కుమారి నుంచి కాశ్మీర్ వరకు 4వేల కిలో మీటర్ల వరకు జోడో యాత్ర చేపట్టి ప్రజల కష్టాలను తెలుసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాలను ప్రతి ఒక్కరికీ తెలపాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పేదలను ఆదుకునే పార్టీ అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్‌ను గద్దె దింపేవరకు ప్రతి ఒక్కరూ ఏకం కావాలన్నారు.తెలంగాణలో ఒక్కరు కూడా ప్రాణ త్యాగాలు చేసుకోకుండా సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2లక్షల రుణమాపి చేస్తానన్నారు. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామన్నారు. దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో కొర్రతండా గ్రామ సర్పంచ్ నార్యనాయక్, ఎంపిటిసి జీవన్‌రెడ్డి, సర్పంచులు కొర్ర సుశీల లక్ష్మణ్‌నాయక్,సరోజ జగన్ నాయక్, శంకర్ నాయక్, మాజి సర్పంచ్ సత్యం ,మేకల వెంకటయ్య, నరేందర్, బాస్కర్, నేనావత్ కుమార్ నాయక్, పురుషోత్తం, వినోద్, పాల్గొన్నారు.

# ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ విభాగంలో పని చేస్తూ బదిలీపై వెళ్తున్న అధికారికి ఘనంగా వీడ్కోలు



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో 2018 నుండి ఆర్.యస్.ఐ గా పనిచేస్తు 2021లో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది వివిధ విభాగాలలో అయిదు సంవత్సరాలు పాటు పని చేస్తూ మహాబూబ్ నగర్‌కి బదిలీఐ వెళ్తున్న రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనుని జిల్లా పోలీస్ కార్యాలయంలో అడీషనల్ ఎస్పి వీడ్కోలు సభ నిర్వహించి ఘనంగా పూలమాల, శాలువాతో సత్కరించి ఆయన చేసిన విధులను కొనియాడారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో అధికారులకి, సిబ్బందికి బదిలీలు అనేది సహజం. పని చేసిన చోట ఉత్తమ ప్రతిభ కనబరిచి అందరి మన్నలను పొందాలని మునుముందు ఆయురారోగ్యాలతో ఉంటూ అనేక పదోన్నతులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ ఎస్పి కె.ఆర్.కె ప్రసాద్‌రావు,ఏ.ఆర్. అడీషనల్ ఎస్పీ హనుమతురావు, ఆర్ఐలు స్పర్జన్‌రాజ్, కృష్ణారావు, సంతోష్, ఆర్‌యస్ఐలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# చౌటుప్పల్ కోర్టును సందర్శించిన జిల్లా ప్రిన్సిపల్ జడ్జీ



చౌటుప్పల్, జూలై 26 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని కోర్టును జిల్లా ప్రిన్సిపల్ జడ్జీ కె.మారుతీదేవి బుధ వారం సందర్శించారు. అనం తరం లక్కారం రెవిన్యూ పరిధిలోని సర్వే నెం. 50లో కోర్టు నిర్మాణం కోసం కేటా యించిన స్థలాన్ని చౌటుప్పల్ కోర్టు జడ్జీ మాహతీ వైష్ణవితో కలిసి పరిశీలించారు. ఈ కార క్రమంలో జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేటీవ్ అధికారి, చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నర్సింహారెడ్డి, మాజీ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, ఊడుగు శ్రీనివాస్, ప్రతినిధులు టి.పరమేస్, జె.శేఖర్, ఎం.నరసింహా, కోర్టు న్యాయవాధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ భూమి పూజ

గుర్రంపోడ్. జులై 26, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల కేంద్రంలో గౌడ జాతి ముద్దు బిడ్డ, బహుజన రాజ్యస్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కోసం బుధ వారం గుర్రంపోడ్ మండల కేంద్రంలో గౌడ సంఘం నాయకులు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ్ సంఘం అధ్యక్షులు, గుర్రంపోడ్ ఎంపిటిసి కుప్ప రాములుగౌడ్, మండల గౌడ సంఘం అధ్య క్షులు ఐతగోని వెంకటేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రావుల సైదులుగౌడ్, మండల గౌడ్ సంఘం నాయకులు గాలి రమేష్‌బాబు గౌడ్, బల్గూరి నగేష్‌గౌడ్, వడ్డెగోని యాదగిరి గౌడ్, వడ్డెగోని రాంబాబుగౌడ్, బోయపల్లి సైదులు గౌడ్, రావుల శ్రీనివాస్‌గౌడ్, రావుల ఆంజనేయులు గౌడ్, ఐతగోని శంకర్ గౌడ్, పరమేష్ గౌడ్, రావుల శంకర్‌గౌడ్, ఎరుకల శంకర్‌గౌడ్, కొండ నరసింహా గౌడ్, వడ్డెగోని సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను కలిసిన సర్పంచు యాదయ్య

సంస్థాన్‌నారాయణపురం, జూలై 26 ప్రభాతవార్త



కెతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను సర్పం చుల ఫోరం రాష్ట్ర ఉపాధ్య క్షులు, అల్లందేవి చెర్వు గ్రామ సర్పంచు సుర్వి యాదయ్యగౌడ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజా సమస్య లను పరిష్కరించడంలో సర్పంచు లకు ఎదురౌతున్న ఇబ్బంద లను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె మూలంగా ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వారి సమస్యలను పరిష్కరించి వారు విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,26,జులై,ప్రభాతవార్త:

మారుమూల తండాలకు పంచాయితీ హోదా కల్పించి గిరిజనులకు పాలనాధికారం అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కిందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం మండలంలోని మర్రిచెట్టు తండాలో రూ20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. గిరిజనులు,ఆదివాసుల కోసం విడివిడిగా హైద్రాబాద్‌లో భవనాలను సైతం ప్రభుత్వం నిర్మించిందని, తండాలలో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృధినద చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి తండాకు రహదారి కల్పించామని, ప్రస్తుతం నియోజకవర్గంలోని ప్రతి పంచాయితీలకు భవనాలను నిర్మిస్తున్నామన్నారు.అదేవిదంగా గిరిజన కుటుంబాలకు 100 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ,నాణ్యమైన విద్యుత్ అందించేందుకు, కొత్తగా ఎస్టీ రెసిడెన్సియల్ ,ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని,గిరిజనులకు రిజర్వేషన్ 10శాతానికి పెంచి విద్యా, ఉద్యోగ అవకాశాలను మెరగు పరిచినట్లు తెలిపారు. గిరి జనులకు పోడుభూములపట్టాలు ఇచ్చి గిరిజన వికాసం పథకంలో ప్రభుత్వం బోర్లు వేయిస్తుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, స్థానిక సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్,బిఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ,కిషన్ బావోజి ,మాచర్ల అంజయ్య, లక్ష్మణ్, ఎంపిడివో ఆర్‌కె శర్మ, పంచాయితీ రాజ్ ఏఈ శంకర్, చిన్న నాయక్,పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నరకయాతనలో గురుకుల విద్యార్థులు - మేడి ప్రియదర్శిని

## ఎక్కడ చూసినా సమస్యల వలయం...అస్తవ్యస్థంగా గురుకుల వ్యవస్థ

నార్కట్‌పల్లి, జూలై 26 (ప్రభాతవార్త)

ప్రభుత్వ గురుకుల హాస్టళ్లకు కనీస మౌలిక సదుపాయాలు కొరవడడంతో గురుకుల హాస్టల్ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ మేడి ప్రియదర్శిని అన్నారు. బుధవారం నార్కట్‌పల్లి మండలం యల్లారెడ్డిగూడెంలో ఉన్న ప్రభుత్వ గురుకుల హాస్టల్‌ని వారు సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఈ హాస్టల్లో అడు గడుగునా సమస్యలు తిష్టవేశాయని, ఏ హాస్టల్లో చూసినా వసతులు కొరవడి ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్ల గాడి తప్పిన నిర్వహణతో దైన్యస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయని, రాత్రి వేళలో చలి వణికిస్తుండగా కనీసం దుప్పట్లు సైతం సరఫరా చేయని ప్రభుత్వ హస్పిటల్‌లో విద్యార్థులు గజగజ లాడుతున్నారని అన్నారు. కనీసం క్లాస్ రూంలలో బెంచీలు లేక కింద కూర్చుని చదువు కోవాల్సిన దారుణమైన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన వసతులు లేక ఒక్క గదిలో 20 మంది విద్యార్థులకు కేటాయించడంతో అందరికీ స్థలం చాలక తరగతి గదులలో పండుకుంటున్నారని, అక్కడ కిటికీలు, తలుపులు సరిగా లేక వర్షాకాలం ప్రభావంతో దోమలు



ఎక్కువై వివిధ అంటువ్యాధుల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. సరైన పారిశుద్ధ్యం లేకపోవడం మరింత బాధాకరమైన విషయమని అన్నారు. విద్యార్థులు దుప్పట్లు లేక పారిశుద్ధ్యం లేక దోమల బారినుండి తమనుతాము కాపాడుకోలేక చిన్నారులు నానా ఇబ్బందులు పడుతున్నారని , వంట గది, డైనింగ్ హాల్ లేక అక్కడే నిలబడి భోజనం చేయడం అధికారుల నిర్లక్ష్యానికి తార్కాణమని అన్నారు. రేకుల షెడ్‌తో ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్‌లో ప్రహరీ కూలి అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనాన్ని పరిశీలించి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకోగా జావలో పురుగులు గల వస్తు న్నాయని వారు తమ ఆవేదనను వెల్లబుచ్చు కున్నారని తెలిపారు. ప్రభుత్వం ఒక వైపు అన్ని హాస్టళ్ళకు సన్నబియ్యం అంది స్తున్నామని గొప్పలు చెప్పు కుంటున్నారు కానీ ఎక్కడ పంపిణీ చేస్తు న్నారో చూపించాలని సవాల్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని అన్ని హాస్టళ్ళకు సొంత భవనాలను నిర్మించాలని, గురుకులాలకు రావలసిన నిధులు ఏ దొంగల జేబులోనికి వెళుతున్నాయో బిఆర్ఎస్‌కు ప్రతినిధి అయిన ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని అన్నారు. ఆమె వెంట నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతి కుమార్, చిట్యాల మండల అధ్యక్షుడు గ్యార శేఖర్, ఇరు మండలాల కార్యదర్శులు, కోశాధికారులు మేడి వాసుదేవ్, పాల మహేశ్, మునుగోటి సత్తయ్య, బిఎస్‌పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ వార్త

# మూడవ రోజుకు చేరిన పల్లెపల్లెకు కాంగ్రెస్ గడపగడపకు శ్రీధర్

నకిరేకల్, జూలై 26 (ప్రభాతవార్త :



ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన పల్లెపల్లెకు కాంగ్రెస్ గడపగడపకు శ్రీధర్ కార్యక్రమం బుధవారం మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్‌లు పట్టణంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలెందర్‌రెడ్డి, నాయకులు కొత్తపల్లి సైదులు, మాజీద్, జ్యోతిబస్, ముద్దం విజయ్, పుగిల్ల శంకర్, కొత్తపల్లి ఎల్లయ్య, సమ్మెట నాగరాజు తదితరులు ఉన్నారు.

# మొక్కలు పంపిణీ చేసిన వార్డు కౌన్సిలర్

నకిరేకల్, జూలై 26 (ప్రభాతవార్త :



నకిరేకల్ మున్సిపాలిటిలోని 3వ వార్డులో వార్డు కౌన్సిలర్ స్వాతి త్రిమూర్తులు ఆధ్వర్యంలో పూలు, పండ్ల మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని అన్ని వీధులలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది నాగరాజు తదితరులు ఉన్నారు.

# భాదిత కుటుంబానికి నగదు అందజేత

చిట్యాల రూరల్, జూలై 26 (ప్రభాతవార్త

మండలంలోని వెలిమినేడు గ్రామంలోని 1వ వార్డుకు చెందిన చిన్నం మల్లేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం విషయం తెలుసు కున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహాగౌడ్ మృతుని నివాసానికి వెళ్లి మల్లేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాడ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. మృతుని కుటుంబానికి రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాటం సత్తయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, దేవాలయం మాజీ చైర్మన్ గోలి గణేష్, నాయకులు ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, ఏనుగు సుధాకర్ రెడ్డి, కర్నాటి కర్నాటి అంజిరెడ్డి, కర్నాటి మల్లారెడ్డి, మారగోని



యాదయ్య, దేశబోయిన మల్లేష్, గోలి మహేష్, అంశాల శ్రవణ్, మాస రమేష్, అంశాల సత్యనారాయణ, ఉంగరాల పటేల్, కంచుకొమ్ముల శ్రీను, గుండెపూరి చంద్రయ్య, ఆరూరి నర్సింహ, మేడి రాములు, సుర్కంటి శంకర్‌రెడ్డి, కంచుకొమ్ముల శివ, చిరగోని శ్రీశైలం, ఆరూరి పాండు, చెరుకు నాగరాజు, ఆరూరి నర్సింహ, చిర్రగోని గణేష్, మేడి రాజు, షేక్ జహంగీర్, కూరాకుల సుధీర్, ఉమ్మెంతల శివ, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

చిట్యాల, జూలై 26 (ప్రభాతవార్త



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసూ _ నేడు నల్లగొండ పట్టణ కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో కార్మి కులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. చిట్యాల మండల కేంద్రంలో గత 21 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు బుధవారం మద్దతు తెలిపారు. అనంతరం చిట్యాల మున్సిపల్ వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో కార్మికులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం పంచాయితీ కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలు పూనుకుంటున్నారు. 21 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు ఏనుగు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి రుద్రవరం నరసింహ, పాల లక్ష్మయ్య, జడల నరసింహ, బాకి అందాలు, జిట్ట మనమ్మ, జనపాల జ్యోతి, పాల యమున, రుద్రవరం మల్లేష్, పాల స్వామి, మేడి శేఖర్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# 28 లక్షలు చోరీ

నార్కట్‌పల్లి, జూలై 26 (ప్రభాతవార్త

బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి వద్దనుండి 28 లక్షల నగదు దొంగి లించబడిన సంఘటన బుధవారం నార్కట్‌పల్లి శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డిజిల్లా రాంజేంద్రనగర్ మండలం కృష్ణాపురం కాలనీ మైలార్‌దేవపల్లికి చెందిన త్రిశక్తి ప్లాస్టిక్ ట్రేడింగ్ సంస్థకు సంబంధించిన వ్యాపార లావాదేవీల తాలూకా డబ్బులు రూ.28 లక్షల రూపాయలను సంస్థకు చెందిన సుశాంత్ కుమార్ తండ్రి నీలాంచల్ అనే వ్యక్తి ఒడిస్సా రాష్ట్రంలో వసూలు చేసుకుని హైద్రాబాదుకు ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులో తిరిగి వెళుతుండగా మార్గమధ్యంలో నార్కట్‌పల్లి శివారులోని పూజితహోటల్ వద్ద బస్సును టిఫిన్ కోసం ఆపగా డబ్బు ఉన్న బ్యాగ్‌ను బస్సులోనే ఉంచి సుశాంత్ వాషరూంకు వెళ్ళి వచ్చే లోగా గుర్తు తెలియని వ్యక్తి ఆ డబ్బును దొంగిలించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సైదాబాబు తెలిపారు. ప్రయాణీకుల విలువైన వస్తువులను తమ వెంట తీసుకువెళుతున్నప్పుడు తగిన జాగ్రత్త వహించాలని ఆయన కోరారు.



# ఏటిఎం ఏర్పాటు చేయాలని వినతి పత్రం

నార్కట్‌పల్లి, జూలై 26 (ప్రభాతవార్త




మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఎస్‌బిఐ ఏటిఎం, పే పాయింట్ లేకపోవడం వల్ల గ్రామస్తులు అదే విధంగా చెర్వుగట్టు తరలివచ్చే వేలాది మంది భక్తులు కూడా అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని వారికి గ్రామంలో ఏటిఎం సేవలు అదేవిధంగా పే పాయింట్ ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన నాయకులు రమేశ్ గౌడ్ మంగళవారం పట్టణ కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరలో ఉన్నతాధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు రమేశ్ తెలిపారు. గ్రామంలో ఎక్కడా కూడా బ్యాంకు లావాదేవీలకు సంబంధించి ఇబ్బంద ఇకలుగకుండా చూడాలని ఆయన కోరినట్లు తెలిపారు.

# స్తంభించిన జనజీవనం

## నాగార్జున సాగర్ జలాశయ నిటిమట్టం

నాగార్జునసాగర్, జులై 26 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం రోజురోజుకు తగ్గుతుంది. బుధవారం సాయంత్రానికి 590 అడుగులకు గాను 515.80 అడుగులు 141.7286 టిఎంసిలకు సమానంగా ఉన్నది. కుడి కాలువకు 5088 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసికి 1350 క్యూసెక్కులు, మొత్తం నీటి విడుదల 6438 క్యూసెక్కులుగా ఉన్నది.
























## మూసీ ప్రాజెక్టుకు భారీగా వరద

### 7 గేట్లు ద్వారా నీటి విడుదల

కేతేపల్లి,జులై26, ప్రభాతవార్త:
మూసీ ప్రాజెక్టు తక్షణ నీటి మట్టం, ఇన్‌ఫ్లోలు మరియు అవుట్ ఫ్లోలు
నీటి మట్టం (ప్రస్తుతం / ఎఫ్‌టిఎల్)
: 642.00 అడుగులు / 645.00 అడుగులు
సామర్థ్యం (ప్రస్తుతం / స్థూల)
3.69/4.46 టిఎంసి,
మొత్తం ఔట్ ఫ్లో : 13.270 క్యూసెక్కులు ద్వారా
గేట్లు : 12,988 క్యూసెక్కులు
(క్రస్ట్ గేట్లు 7 సంఖ్యలు
( సి3,సి4, సి5,సి6,సి7,సి8,సి10)
3 ఒక్కొక్కటి)
కాలువలు: 282 క్యూసెక్కులు
ఎడమకాలువ : 141 సి/ఎస్ (18)
కుడికాలువ : 141 సి/ఎస్ (18)

# అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి

**-మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాకులు నాగమణి**

*మిర్యాలగూడ రూరల్, జూలై 27 ప్రభాతవార్త*



ఖరీఫ్ సీజన్ మొదలైన నేపథ్యంలో అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి అన్నారు. బుధవారం మిర్యాలగూడ రైతువేదికలో డివిజన్‌లోని మండల వ్యవసాయాధికారులు, విస్తరణాధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రైతు భీమా పథకంలో 18 నుండి 59 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో రైతు భీమా చేయించుకున్న రైతులు వారు ఎద్దైనా సవరణలు ఉన్నచో వ్యవసాయ విస్తరణాధికారిణి సంప్రదించి ఈనెల 30లోపు సవరించుకోవాలని కోరారు. అంతే కాకుండా గతంలో కానీ, కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ వచ్చి రైతు భీమా నమోదు చేసుకొని రైతులు అగస్టు 5వ తేదీ లోపు రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు భీమా దరఖాస్తుకు రైతు అధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, నామిని అధార్‌కార్డు జీరాక్స్‌తో దరఖాస్తు ఫారమ్ జత చేసి రైతు స్వయంగా వ్యవసాయ విస్తరణాధికారులకు రైతు వేదికలో అందజేయాలని తెలిపారు. అదే విధంగా పంటల నమోదు కార్యక్రమాన్ని జాగ్రత్తగా రైతు సర్వే నెంబర్ వారీగా ఎవ పంటలు వేశారో అన్లైన్లో వ్యవసాయ విస్తరణాధికారులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు స్టేఫీగ్రాప్, ఎఓలు కళ్యాణ్‌చక్రవర్తి, సైదానాయక్, అర్చన, రుషింద్రమణి, ఎఇఓలు అజ్మీరా సైదులు, రమేష్‌నాయక్, షఫీ, హిమబిందు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికులపై వివక్ష తగదు

*త్రిపురారం,26,జులై,ప్రభాతవార్త:*



గ్రామ పంచాయితీలలో పారిశుధ్యం,మంచినీరు, విద్యుత్,పరిరక్షణ తదితర పనులలో క్షేత్ర స్థాయిలో కీలక భూమిక పోషిస్తున్న తమ న్యాయమైన సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం వివక్షత చూపడం తగదని జిల్లా పంచాయితీ కార్మికుల సంఘం అధ్యక్షులుపోలె సాంబయ్యఅన్నారు. తమ సంఘం జెఏసి పిలుపుమేరకు చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం 21వ రోజు జోరు వానను సైతం లెక్క చేయకుండా సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విఆర్ఎ,వివోఏ తదితర క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందిని క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు అన్ని రకాలుగా సహాయ పడుతుందని ,గ్రామ స్థాయిలోమల్టీపర్పస్ వర్కర్ విధానంతో ప్రజలతో మమేకం అయి అన్నిరకాల పనులు చేస్తున్నతమ న్యాయమైన సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం అన్నారు. వార్షిక కార్మికులుగా తక్కువ వేతనంతో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నతమ సర్వీస్‌ను క్రమబద్ధీకరించడంతోపాటు అర్హులైన వారికి ప్రమోషన్‌లు, జివో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాదబీమా వర్తింపజేయాలని, కనీస వేతన చట్టాన్ని అనుసరించి 19,500ల రూపాయలు చెల్లించడంతో పాటు ఉద్యోగభద్రత, తదితర సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ గ్రామీణ పురస్కారాల సాధనలో అంతర్గతంగా తమ పాత్ర కీలకమన్నారు. చిరుద్యోగులను కడుపులో పెట్టుకుంటామన్న ప్రభుత్వ మాటలను తాము విశ్వసించాలంటే మమ్మల్ని కూడా తమ బిడ్డల్లా చూడాలన్నారు. రాష్ట్ర ప్రగతిలో తమ పాత్ర కూడా ఉందని,పారిశుధ్య కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని అన్నారు. ఆయన వెంట సంఘం మండల అధ్యక్షులు దేవోజు సురేష్, శ్రీను, పెంటయ్య, ముత్తమ్మ, వెంకన్న, తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*తిరుమలగిరి 26 ప్రభాతవార్త*



గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రమణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, వంకలు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అలాంటి సమయంలో ఎవరు ఇంటి నుండి బయటకు రావద్దని ఎవరు కూడా దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు. అదేవిధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లలో, చెట్ల కింద, వాగుల వద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏవైన ఇబ్బందులు కలిగితే వెంటనే రెవెన్యూ సిబ్బందికి గాని పోలీసులకు గాని సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్వీచ్ ఆన్ చేయవద్దని చెట్ల కింద ఉండవద్దని రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలు అలుగు పోసే వద్దకు వెళ్లినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైతే తప్ప వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు.

# మిర్యాలగూడకు ఎస్‌ఎఫ్ఐ సైకిల్‌యాత్ర.. ఘన స్వాగతం

*మిర్యాలగూడ క్రైం, జూలై 27 ప్రభాతవార్త*



విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్‌ఎఫ్ఐ అధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్‌యాత్ర బుధవారం మిర్యాలగూడకు చేరింది. యాత్రకు సిపిఎం, డివైఎఫ్ఐ నాయకులు ఘన స్వాగతం పలకగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు మాట్లాడుతూ కేజి నుంచి పీజి ఉచిత విద్య, మన ఊరు మనబడి పథకం కింద ప్రభుత్వ పాఠశాలలల అధునీకరణ, మౌళిక వసతుల కల్పన, మెస్‌చార్జీల పెంపు తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఈనెల 27 వరకు సైకిల్‌యాత్ర చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డబ్బీకార్ మల్లేష్, వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతమ్‌రెడ్డి, మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్, జగన్, మంగారెడ్డి, పాండు, లక్ష్మణ్, రమేష్, వీరన్న, సుమన్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ




# మొక్కల పెంపకం సామాజిక బాధ్యత: కమిషనర్

*ఇందిరమ్మకాలనీ(ర్యాలగూడ రూరల్, జూలై 27 (ప్రభాతవార్త)*



కాలుష్య నియంత్రణకు మొక్కల పెంపకం సామాజిక బాధ్యతగా పరిగనించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీ ప్రధాన రహదారి వెంట కౌన్సిలర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావుతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం అయన మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్వేత, వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు మురళిచారి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమాకు దరఖాస్తుల అహ్వానం

## -వ్యవసాయాధికారిణి స్టేఫీగ్రాఫ్

*మిర్యాలగూడ రూరల్, జూలై 27 ప్రభాతవార్త*



2023-2024 అర్థిక సంవత్సరానికి గాను 18 ఏళ్ల నుండి 59 ఏళ్ల లోపు వయస్సు గల రైతులు రైతు భీమాకు దరఖాస్తులు చేసుకోవాలని మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారిణి స్టేఫీగ్రాఫ్ అన్నారు. బుధవారం స్థానికంగా అమె మాట్లాడుతూ జూన్ 18 వరకు పట్టాదారు పాస్‌పుస్తకం పొందిన రైతులు పాస్‌పుస్తం, అధార్‌కార్డు, నామిని అధార్ కార్డుతో అగస్టు 5లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వ్యవసాయ కార్యాలయంలో నేరుగా తమ దరఖాస్తులు సమర్పించాలని స్టేఫీగ్రాఫ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఓలు అజ్మీరా సైదులు, రమేష్‌నాయక్, షఫీ, హిమబిందు, స్వప్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# -ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అరీఫ్

*మిర్యాలగూడ క్రైం, జూలై 27 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్‌భవన్‌లో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అరీఫ్ అధ్వర్యంలో బుధవారం పలువురు ఎబివిపి కార్యకర్తలు ఎన్ఎస్‌యుఐ అధ్వర్యంలో ఈ సందర్భంగా అరీఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ద్వారానే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి రాహుల్‌గాంధీని ప్రధాని చేసేందుకు యువత సంసిద్ధులు కావాలన్నారు. ఎబివిపి కార్యదర్శి అవుల రోమన్‌కుమార్ అధ్వర్యంలో రాము, బాలకృష్ణ, డి.వంశీ, ఉపేందర్, వి.వంశీ, గణేష్ తదితరులు ఎన్ఎస్‌యుఐలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, చాంద్‌పాషా, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెన్‌పహాడ్, జూలై 26 (ప్రభాతవార్త)

గత వారం రోజుల నుండి విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు దోమలు, ఈగల వలన రోగాలు వ్యాప్తి చెందే పరిస్థితులు ఉన్నందున మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, పాలకవర్గం అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని, ఎక్కడ కూడా నీళ్ల నిల్వ ఉండకుండా చూడాలని, నీళ్ల నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ ఉపయోగించి ప్రజలకు రోగాలు వ్యాప్తి చెందకుండా చూడాలని మండల ఇంచార్జి బాణాల శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ బుధవారం మండలంలోని దోసపహాడ్ గ్రామంలో ఆయిల్ బాల్స్ వాడే విధానాన్ని స్వయంగా చూపించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంపత్ వనాలను గ్రామంలో నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఏఈ గోపి, ఎంపీవో నరేష్, ఏపీవో రవి, ఈసీ ఏకస్వామి, ఎన్నెస్పీ ఏఈ పాండు నాయక్, పంచాయితీ కార్యదర్శి సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ కొండేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయితీ కార్మికుల వినూత్న నిరసన

పెన్‌పహాడ్, జూలై 26 (ప్రభాతవార్త)

గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ కార్మికులు వినూత్నంగా భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్నలు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నకిరేకంటి నర్సయ్య, విజయ్‌కుమార్, పాండురంగయ్య, కె. వెంకన్న, గజ్జల నాగయ్య, గోపాల్, లక్ష్మయ్య, ఎల్లమ్మ, రజిత, రమణ, ఉపేందర్, బాలాజీ, బాబు, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.



## మణిపూర్‌లో క్రైస్తవులపై దాడిని నిరసిస్తూ ర్యాలీ

సూర్యాపేట టౌన్, (ప్రభాతవార్త) :

లౌకిక, ప్రజాస్వామిక దేశంలో క్రైస్తవ మహిళలపై దాడులు చేయడం హేయమైన చర్య అని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ చైర్పర్సన్ మామిడి సామ్సన్, తెలంగాణ బాప్టిస్ట్ కన్వెన్షన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ ప్రభుదాస్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో మణిపూర్‌లో క్రైస్తవులపై పైశాచిక దాడుల్ని నిరసిస్తూ పలు వీధుల నుండి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ స్త్రీలకు అత్యంత గౌరవం ఇచ్చే ఈ దేశంలో సామూహిక అత్యాచారాలు జరపడం అత్యంత నీచమైన చర్య అని పేర్కొన్నారు. కేంద్ర, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించి, మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని, ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీసాల గోవర్ధన్, ప్రభుదాస్, సాయిని జాకబ్, కిరణ్, కరుణాకర్, మత్తయ్య, సజీవ, అన్న, దేవయ్య, దయానంద, ఎస్తేర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్‌దే విజయం

ఆలేరు, జూలై 26, (ప్రభాతవార్త):

ఆలేరు భువనగిరి నియోజకవర్గంలో రేపు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక పట్టణ కేంద్రంలో వైయస్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి బీర్ల ఐలయ్య అధ్యక్షతన సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా అంజన్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కొంతమంది వీడిన ఒరిగేది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల పార్టీ అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ఆలేరు బోనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూడుదల నగేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ్రు శోభరాణి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, అన్నం సంజీవరెడ్డి, పొరెడ్డి అయోధ్య రెడ్డి, ఎంపీపీ గందమాల అశోక్, బీర్ల శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి, పద్మ, కౌన్సిలర్ చింతలపని సునీత శ్రీనివాస్‌రెడ్డి, మల్లెల శ్రీకాంత్, కలకుంట్ల లోకేష్, అంగడి ఆంజనేయులు, ఉట్కూరి సురేష్, సుంకరి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు ప్రాంత ఉద్యమాల దిక్సూచి కామ్రేడ్ సుధగాని ఎట్టయ్య

ఆలేరు, జూలై 26, (ప్రభాతవార్త):

ఆలేరు ప్రాంత ఉద్యమాల దిక్సూచి కామ్రేడ్ సుధగాని ఎట్టయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. బుధవారం ఆలేరు మండల కేంద్రంలో శార్బనాపురం గ్రామంలో 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథిగా ఎండీ జహంగీర్ హాజరై ఆవిష్కరణ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎట్టయ్య ఈ ప్రాంతంలో ఎట్టి వాకిరికి వ్యతిరేకంగా దొరల అఘాయిత్యాలకు వ్యతిరేకంగా నికరంగా నిలబడి పోరాటాలు నిర్మించిన వ్యక్తి అని ఈ ప్రాంతంలో దొరలు వ్యవసాయ కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్న తరుణంలో దొరలకు వ్యతిరేకంగా నిలబడి వ్యవసాయ కార్మికుల కూలీలు పెంచాలని వీధి నాటకాల ద్వారా కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ఉద్యమాలు నిర్మించారని అన్నారు. సీపీఎం పార్టీ నాయకత్వంలో పేదలకు భూములు పంచిన చరిత్ర కామ్రేడ్ సుధగాని ఎట్టయ్యకు దక్కిందని కొనియాడారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మంగ నరసింహులు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ రైతు సంఘం మండల కార్యదర్శి సుధగాని సత్యరాజయ్య, ఎట్టయ్య సతీమణి చంద్రకళ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌలు, బుగ్గ నవీన్, జర్నలిస్ట్ దాసి శంకర్, సీఐటీయు పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్, శాఖ కార్యదర్శి కారే రాజు, రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేశం, పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి: రూరల్ సీఐ

సూర్యాపేట రూరల్, జూలై 26 (ప్రభాతవార్త)

గత కొద్ది రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రూరల్ సిఐ అశోక్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అలాంటి సమయంలో ఎవరూ కూడా దాటు ప్రయత్నం చేయరాదని ప్రజలకు సూచించారు. అదే విధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్ల కింద, వాగుల వద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏదైనా ఇబ్బందులు కలిగితే వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయవద్దని రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల పక్క ఉన్న విద్యుత్ స్తంభాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



## ప్రారంభానికి నోచుకోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

సూర్యాపేట రూరల్, జూలై 26 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి అయి సంవత్సరాలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదు. సుమారు రూ. 471.75 లక్షల అంచనాతో 2017 సంవత్సరంలో ప్రారంభమైన ఇండ్ల నిర్మాణం 70 శాతం మాత్రమే పూర్తి అయింది. పూర్తి అయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు శిథిలావస్థకు చేరుకోక ముందే అర్హులైన పేదలకు అందజేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట నుండి జనగాం వెళ్లే రహదారి పక్కన ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉందని వెంటనే ప్రభుత్వం, అధికారులు స్పందించి నిర్మాణం జరగాల్సిన మిగతా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సకాలంలో పూర్తి చేసి అర్హులైన పేదలకు అందజేయాలని స్థానికులు కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు ధరఖాస్తులు

ప్రభాతవార్త, సూర్యాపేట

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు గాను ఆసక్తి గల ప్రభుత్వ, లోకల్ బాడీ యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ ధరఖాస్తులను తగిన ఆధార ప్రతులతో సంబంధిత నియంత్ర అధికారి ద్వారా రెండు సెట్లతో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు కనీస బోధనానుభవం 15 సంవత్సరాలు, ఉపాధ్యాయులు కనీస బోధనానుభవం 10 సంవత్సరాలు కలిగిన వారు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ధరఖాస్తు చేసుకోవడానికి అర్హత కలిగి ఉండాలన్నారు. అసలు ప్రతిపాదనలతో నియమిత నమూనాలో నేరుగా ఆగస్టు 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు.

# భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

*భువనగిరి, ప్రభాతవార్త :*

భువనగిరి నుండి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా కుంభ అనిల్‌కుమార్‌రెడ్డికి టిక్కెట్ ఇస్తున్నట్లు ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్పష్టమైన హామీ ఇచ్చారు. గత మూడు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీని వీడి కేసీఆర్ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్న కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి పేరును పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం పార్టీ వర్గాలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయగా కుంభం అనుచరవర్గం సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ లేదా, ఎంపీ టిక్కెట్ ఇస్తారు కానీ ఇంత తొందరగా సీఎం కుంభం పేరును ప్రకటిస్తారని ఎవ్వరూ ఊహించలేదు. ఎంపీ అభ్యర్థి పేరును ప్రకటించిన మొట్టమొదటి క్రెడిట్ కుంభం దక్కించుకున్నారు. సిట్టింగ్ భువనగిరి ఎమ్మెల్యేకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి కేసీఆర్ స్పష్టంగా ఎంపీ అభ్యర్థిని ప్రకటించినట్లు అధికార పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. కుంభం పార్టీలో చేరిన రోజే కేసీఆర్ తన ప్రసంగంలో కోట్లు ఖర్చు పెట్టి ఎందుకు పోటీ పడతారు డబ్బులు అనవసరంగా ఖర్చు పెడతారు. చరోకా పదవి ఇస్తా జోడెద్దు మాదిరిగా పార్టీని నడుపుకుని మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోండని అన్నారు. అదేవిధంగా అనిల్‌కుమార్‌రెడ్డిని పార్లమెంట్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో సిట్టింగన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డికి ఇబ్బంది లేకుండా కార్యకర్తలు కన్ఫ్యూజ్ కాకుండా ఇద్దరికి జోడెద్దు పదవులు కేసీఆర్ ప్రకటించారు. కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి కుటుంబం కాంగ్రెస్ కుటుంబం. వారి చిన్నాన్న కుంభం రమణారెడ్డి రామన్నపేట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వలిగొండ సర్పంచ్‌గా సుదీర్ఘకాలం పాటు పనిచేశారు. బెంగుళూరులో బిల్డర్‌గా వ్యాపారం చేస్తున్న సమయంలోనే ఆయన కుటుంబానికి కాంగ్రెస్‌తో ఉన్న సంబంధాల నేపథ్యంలో దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డితో మంచి సంబంధాలు ఏర్పడ్డాయి. ఆయనతో ఉన్న సంబంధాల కారణంగా రాజకీయాల వైపు మొగ్గు చూపి వైఎస్సార్ ప్రభుత్వంలో కాంగ్రెస్‌లో చేరారు. 2018లో భువనగిరి ఎమ్మెల్యేగా పోటీ చేసి టీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ళ శేఖర్‌రెడ్డికి గట్టి పోటీ ఇచ్చి ఓటమి పాలయ్యారు. గతంలో నుండి పోటీ చేసిన ఏ కాంగ్రెస్ అభ్యర్థికి రానన్ని ఓట్లు 60వేలు సాధించారు. ఓటమి చెందిన పార్టీని, కార్యకర్తలను కాపాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను బలోపేతం చేశారు. కానీ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ఏర్పడ్డ విభేదాల కారణంగా కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి అధికార పార్టీలో కేసీఆర్ ఆధ్వర్యంలో చేరి బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ముఖ్యమంత్రి చేత ప్రకటింపజేసుకున్నారు.

# ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రులకే వెళ్ళండి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రిలో చేరి వైద్యమైన తరువాత వారి వైద్య ఖర్చులకు అయినటువంటి ఖర్చుల తాలూకా బిల్లులు ఆయా ఆసుపత్రులు వారి నుండి తీసుకువచ్చిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గ ప్రజలకు సహాయం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో మొత్తంలో 5,326 మందికి సీఎంఆర్ఎఫ్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎల్‌వోసీ కూడా నియోజకవర్గంలో చాలా మందికి ఇప్పించడం జరిగిందని అన్నారు. ఈ ఎల్‌వోసీ కేవలం నిమ్స్ ఆసుపత్రిలో మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రైవేటు ఆస్పత్రిలో ఈ ఎల్‌వోసీ వర్తించదని తెలియజేశారు. పేషెంటునకుల ఎవరైనా సరే నిమ్స్‌కి వెళ్ళి వైద్యం చేయించుకుంటూ వైద్య ఖర్చుల కోసం ఎల్‌వోసీ కోరిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్‌వోసీ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. బుధవారం నియోజకవర్గంలో ఐదుగురికి రూ.11లక్షల ఎల్‌వోసీ ద్వారా సహాయం చేయడం జరిగిందని తెలిపారు. గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన యాదమ్మకు రూ.1లక్ష, 2 చిన్న గౌరాయపల్లికు చెందిన లహరికి గుండె మార్పిడికి గాను నిమ్స్ ఆసుపత్రిలో ప్రస్తుతం వైద్యపరీక్షలు జరుగుతున్నాయని, ఈ అమ్మాయికి వైద్యం కోసం రూ.2.5లక్షల మంజూరు చేయడం జరిగిందని, వంగపల్లి గ్రామానికి చెందిన గవ్వల ఎల్లయ్యకు రూ.2.5లక్షలు, బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామానికి ఎందిన నవీన్‌కు రూ.2.5 లక్షలు, రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన సిద్ధార్థ రూ.2.5లక్షలు, రఘునాథపురం గ్రామానికి చెందిన చింతకింది సిందుకు రూ.2.5 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ విధంగా పేదవారికి వైద్యఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధిన ఉండి నిధులు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం పేదవారికి ఆదుకుంటుందని తెలిపిరాఉ. నియోజకవర్గ ప్రజలకు ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళి వైద్యఖర్చులు భరించలేక అప్పులు చేస్తూ ఇబ్బంది పడకూడదు కావున మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిక ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాల అదుబాటులోకి వచ్చాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం లభిస్తుందని కావున ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళి వైద్యం చేయించుకోవాలని తెలిపారు. మున్సిపల్ ప్రాంతాల్లో అదనంగా బస్తీ దవాఖానాలను మంజూరు జరిగాయని, బస్తీ దావఖానాలకు కావాల్సిన సబ్ సెంటర్ బిల్డింగ్ కూడా మంజూరు జరిగాయని తెలిపారు. రూ.20లక్షల రూపాయలతో సబ్ షెంటర్ బిల్డింగ్ మంజూరు అయినట్టు తెలిపారు. గ్రామాలలో గతంలో ఉన్న సబ్‌సెంటర్‌లను పల్లె దవఖానాలుగా మార్చుతూ అక్కడ కూడా సబ్ సెంటర్ భవనాల నిర్మాణానికి రూ.20లక్షలతో ప్రభుత్వం బిల్డింగ్‌లు మంజూరు చేసిందని తెలిపారు. కేవలం ఆలేరు నియోజకవర్గంలో 34 సబ్‌ష ఎంటర్ బిల్డింగులు భవనాలు మంజూరు జరిగాయని తెలిపారు. ప్రతి సబ్ సెంటర్ భవనంలో డాక్టర్‌లు అందుబాటులో ఉంటారని, ఈ విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు దగ్గరగా వైద్యం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని కావున ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకే వెళ్లి వైద్యం చేయించుకోవాలని తెలిపారు.

# దళిత బంధు లబ్ధిదారులు ఆర్థికంగా సాధికారిక సాధిస్తున్నారు

*భువనగిరి ప్రభాతవార్త:*

దళితబంధు లబ్ధిదారులు ఆర్థికంగా సాధికారిత దిశగా పయనిస్తున్నారని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జినుకల శ్యాంసుందర్ తెలిపారు. నక్రేకల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రామన్నపేట మండలం కుంకుడుపాముల గ్రామంలో దళితబంధు పథకం ద్వారా లబ్ధి పొందిన వారి యూనిట్లను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి దళిత బంధు పథకాన్ని వారు ఉపయోగించుకుంటున్న తీరును పరిశీలించారు. పులిగిల్ల కృష్ణవేణి, యాదమ్మ, పొలెపాక ఎల్లయ్యల మినీ డైరీ యూనిట్లను, గడ్డం కిరణ్‌కుమార్ ట్రాక్టర్, వ్యవసాయ పనిముట్ల యూనిట్‌ను, వారికి వచ్చే ఆదాయ వివరాలను కనుక్కున్నారు. లబ్ధిదారులు నేరుగా ఇంటింటికి వెళ్లి లీటర్ పాలను రూ.80 చొప్పున అమ్ముతున్నామని, దళిత బంధు పథకం ద్వారా తమ కుటుంబాలకు లబ్ధి చేకూరిందని, తాము ఆర్థికంగా ప్రయోజనం పొంది సంతోషంగా జీవిస్తున్నామని వారు తెలియజేశారు. గడ్డం కిరణ్ కుమార్ ట్రాక్టర్ లబ్ధిదారుడు తాను పొలం దున్నినందుకు గంటలకు రూ.1400 సంపాదిస్తున్నానని, 10 గంటలకు 4వేలు ఖర్చు వస్తున్నదని, 10 గంటలు పనిచేస్తే 10వేలు మిగులుతాయని తెలియజేశారు. దుప్పెల్లి లింగమ్మ అమ్మనబోలు గ్రాముములో దయాగ్నస్టిక్ సెంటర్‌ను, గడ్డం నర్సమ్మ కిరాణం జనరల్ స్టైర్స్‌ను నెలకొల్పి సఫలవంతముగా నడుపుతున్నారు. దాదాపుగా ప్రతి నెల ఖర్చులు పోను రూ.40వేలు సంపాదిస్తున్నామని, దళితబంధు ద్వారా పొందిన ఆర్థిక సహాయంతో లబ్ధి పొంది సంతోషంగా ఉన్నామని, కూలీపని చేసుకుంటున్న తమకు దుకాణాలను నెలకొల్పి యజమానులుగా చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ బాల్ సింగ్ పాల్గొన్నారు.

## రఘునాథపురం పాల చైర్మన్ పరుశరాములును సన్మానించిన ప్రభుత్వ విప్

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ మదర్ డైరీ పాల ఉత్పత్తి కేంద్రం చైర్మన్‌గా ఎన్నికైన బత్తిని పరశురాములు గౌడ్‌ను బుధవారం ఆలేరు శాసనసభ్యులు, భుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. చైర్మన్ ఎన్నికైన సందర్భంగా బత్తిని పరశురాములు గౌడ్‌ని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి సట్టు తిరుమలేష, యువజన కోశాధికారి కటకం స్వామి, గ్రామసర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, సెక్రటరీ బత్తెము కనకరాజు, రామిండ్ల నరేందర్, భోగ రాజు, బత్తిని బలరాం, కటకం వెంకటేశం, చెన్న నర్సింగరావు, పులి నవీన్, దొంకెన మహేందర్, బత్తిని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

## యాదాద్రిలో ఘనంగా మొహరం వేడుకలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



మొహరం వేడుకలలో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లి గ్రామంలో ఘనంగా మొహరం వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని గుండ్లపల్లి బీసీ కాలనీలో జరుగుతున్న మొహరం వేడుకలలో యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెలిమేల్లి శ్రీధర్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బందారపు భిక్షపతి, మాజీ యాదాద్రి వార్డు సభ్యులు గడ్డం చంద్రంగౌడ్, గంధమల్ల ఉపేందర్‌గౌడ్, గుండ నరసింహాగౌడ్, ఎరుకల హరేందర్‌గౌడ్, గడ్డం యేళ్ళస్వామి, అరే పాండుగౌడ్, బొజ్జ శివప్రసాద్, అరే శివకుమార్, పల్లేపాటి శ్రీను, రాజు, రజినీకాంత్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీశునికి ఆరు వెండి కలశాలు బహూకరణ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారికి బుధవారం యాదగిరిగుట్టకు చెందిన గౌలీకర్ శ్యామ్‌లాల్ వారి కుటుంబసభ్యుల రూ.2.51 లక్షల విలువల గల ఆరు వెండికళశాలను బహూకరించారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ కళశాలను దేవస్థాన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేసారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.



## శ్రీయాదాద్రిలక్ష్మీనరసింహస్వామి వారి జన్మనక్షత్రం సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేకపూజలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి పుణ్యక్షేత్రంలో శ్రీస్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా దేవస్థానంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టోత్తర శతకటాభిషేక కార్యక్రమాన్ని అర్చకస్వాములు వైభవోపేతంగాన ఇర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థాన అధికారులు, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో అనుమానాస్పదంగా మహిళ మృతి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్టలో గల శ్రీలక్ష్మీనారాయణస్వామిలీ రూమ్స్‌లో అద్దెకు ఉంటున్న మహిళ అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. సీఐ రమేష్ తెలిపిన వివరాల మేరకు భువనగిరి మండలం హనుమాపురం గ్రామానికి చెందిన ప్రకారం నాగపురి సునీత (48) ఈ నెల 23వ తేదీన యాదగిరిగుట్టలో గల శ్రీలక్ష్మీ నారాయణ మరొక ఇద్దరితో అదే రూంలో ఉన్నారు. కాగా బుధవారం ఉదయం సుమారు 5 గంటల ప్రాంతంలో ఆమెతో ఉన్న తన చెల్లి లక్ష్మీ, మరో వ్యక్తి పొట్ట కృష్ణయ్యలు తనను నిద్రలేపడానికి ప్రయత్నించగా ఆయాస పడుతుండడంతో వెంటనే భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే ఆమె చనిపోయిందని నిర్ధారించారు. ఇట్టి మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సంక్షేమ పథకాలపై కళాజాత కార్యక్రమం



జాజిరెడ్డిగూడెం 26 ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. బుధవారం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు, హరితహారం, సీజన్ వ్యాధులపై ప్రజలకు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు ప్రజలను అప్రమత్తం చేయాలి

## టెలి కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతకుమారి

ప్రభాతవార్త, సూర్యాపేట

వారం రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. బుధవారం హైద్రాబాద్ నుండి నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సత్వర చర్యలపై పలు సూచనలు చేశారు. జిల్లాలో టీమ్‌గా వివిధ శాఖల అధికారులు నిబద్ధతతో సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. చెరువులు, వాగులు, కాలువలు వర్షపు నీటితో పొంగి పొర్లుతున్నందున నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే లోతట్టు ప్రాంతాలత ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 1035 చెరువుల్లో 35 చెరువులు పూర్తి స్థాయిలో నిండినట్లు పేరొ క్నారు. జిల్లాలో ఆరు ప్రాంతాల్లో వరద ఉధృతి ఉండడంతో నిఘా ఉంచామన్నారు. జిల్లా అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు చేసినట్లు కలెక్టర్ వెంకట్రావ్ తెలిపారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుందని ఇప్పటికే ఏడు గేట్ల ద్వారా నీటిని దిగువకు వదులుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎ. వెంకట్‌రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జేసీబీతో రోడ్డుపై నిలిచిన నీటిని తీసివేత: చైర్మన్

ఆలేరు, జూలై 26, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలో 7వ వార్డులో మార్కండేయ కాలనీలోని ఇటీవల కురుస్తున్న బారీ వర్షాలకు రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వార్డు ప్రజలు చైర్మన్‌కు పిర్యాదు బుధవారం రోజున చేయడంతో వెంటనే స్పందించి ఉటహావుటిన అధికారులు సిబ్బందితో పాటు జేసీబీతో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అక్కడికి చేసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించారు. అనంతరం ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేస్, పట్టణ కార్యదర్శి దయ్యాల సంపత్, కాలనీ వాసులు బేతి శ్రీను, మున్సిపల్ సిబ్బంది ఏఈ శివకుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## బిరుకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

ఆలేరు, జూలై 26, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పరిధిలో క్రాంతి నగర్‌లో నివాసముంటున్న చిట్యాల లలిత(వృద్ధురాలు) బీరుకురి ఫౌండేషన్‌ఆధ్వర్యంలో రోజున ఫౌండేషన్ సభ్యులు సహకారంతో ఆర్థికసహాయం అందజ ేశారు.కౌన్సిలర్ సంగు భూపతి, పాశికంటి సంపత్‌స ంమార్, గోపగాని అనిల్‌కు మాం ౯గౌడ్ తదితరులు పా ల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జిలతో గ్రామపంచాయతీ కార్మికుల నిరసన

జాజిరెడ్డిగూడెం 26 ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు జీడి కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీశైలం, నాగులు నాయక్, శంకర్, యాకుబ్, ప్రవీణ్, భాషామియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

శాలిగౌరారం 26 ప్రభాతవార్త



మండలంలోని ఇటుకలపహాడ్ గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు కణుకు వెంకటేశ్వర్లు ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించగా బుధవారం గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ప్రగాఢ సానూభూతి తెలిపి కుటుంబానికి రూ.42 వేల ఆర్థికసాయం అందజేసినట్లు సీనియర్ గ్రామీణ వైద్యుడు ఏపూరి పరాంకుశం తెలిపారు. ఆర్థికసాయం అందించడంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో రూ.20 వేలు, డాక్టర్ రాపోలు రఘునందన్ మంజుల ఆధ్వర్యంలో రూ.10 వేలు, శ్రీనివాస్ నర్సింగ్ హోమ్ తోటి పూర్వ సిబ్బంది రూ.12 వేలు కలిపి మొత్తం రూ.42 వేలు వారి కుటుంబానికి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం గౌరవ అధ్యక్షులు దునక వెంకన్న, అధ్యక్షులు మాదు వెంకన్న, కార్యదర్శి వెంకటనర్సయ్య, ఉపాధ్యక్షులు గణేష్, ఉపాధ్యక్షులు మహేష్, శ్రీనివాస్ నర్సింగ్ హోమ్ శ్రీనివాసులు, భాస్కర్, రమేష్, ల్యాబ్ ఇన్‌చార్జి ఫహీమ్‌లు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ డే వేడుకలు

జాజిరెడ్డిగూడెం 26 ప్రభాతవార్త



బహుజన సమాజ్ పార్టీ జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో బుధవారం రిజర్వేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఈసీ మెంబర్ దాసరి శ్రీను పాల్గొని మాట్లాడారు. కొల్లాపూర్ సంస్థానంలో అణగారిన వర్గాలకు ఎవరి జనాభా ధమాషా ప్రకారం వారికంతా వాటా ఇచ్చిన రిజర్వేషన్ల పితామహుడు మొట్టమొదటి చక్రవర్తి చత్రపతి సాహు మహారాజు అని అన్నారు. అణగారిన వర్గాలకు ఉచిత ప్రాథమిక విద్య అందించి మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిభాయి పూలే ఆశయాలతో స్త్రీల విద్యను ప్రోత్సహించారన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు శోభ, ప్రధాన కార్యదర్శి రాంబాబు, మహిళ కన్వీనర్ మనిషా, నాగారం మండల అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## విస్తారంగా వర్షాలు..మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తుంగతుర్తి 26 ప్రభాతవార్త

గత కొద్ది రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుంగతుర్తి ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, వంకలు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అలాంటి సమయంలో ఎవరు కూడా దాటే ప్రయత్నం చేయరాదని ఎస్ఐ ప్రజలకు సూచించారు. అదేవిధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లలో, చెట్ల కింద, వాగుల వద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏవైన ఇబ్బందులు కలిగితే వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయవద్దని చెట్ల కింద ఉండవద్దని రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వెలుగుపల్లి రుద్రమ్మ చెరువు అలుగు పోస్తున్నందున దాని కింద ఉన్న గ్రామాలు వెలుగుపల్లి, కేశవపురం, అన్నారం, సంగెం గ్రామాల ప్రజలు, రైతులు వాగులు దాటుటకు ప్రయత్నం చేయరాదు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నూతనకల్ 26 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ నరేష్ అన్నారు. బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వర్షాల వల్ల ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉందని పరిమిత వేగంతో నడపాలని, అతి వేగం వల్ల వాహనాలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. చెట్ల కింద, పాడైన భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంట్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ను ముట్టుకోరాదని కోరారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్లరాదన్నారు. నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దని చెప్పారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కాల్ చేయాలని కోరారు.

## ఎక్స్‌ప్రెస్ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

జాజిరెడ్డిగూడెం 26 ప్రభాతవార్త

సూర్యాపేట-జనగాం రూట్‌లో ఎక్స్‌ప్రెస్ బస్సుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట డిపో మేనేసర్ సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ కోరారు. మంగళవారం నుండి సూర్యాపేట-జనగాం రూట్‌లో రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులను సూర్యాపేట డిపో నుంచి ఒకటి జనగావ డిపో నుండి ఒక బస్సును నడుపుతున్నారని పేర్కొన్నారు. ఈ బస్సులను తక్కువ స్టేజీలతో తొందరగా చేరుకునే విధంగా ప్రారంభించడం జరిగిందన్నారు. సూర్యాపేట నుండి బయలుదేరిన ఈ బస్సు తిమ్మాపురం, అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి, మొండ్రాయి, దేవరుప్పుల, సింగరాజుపల్లి స్టేజీలలోనే ఆగుతూ జనగాం చేరుకుంటుంది. సూర్యాపేట నుండి జనగాంకు రూ.140, సూర్యాపేట-తిరుమలగిరికి రూ.80, తిరుమలగిరి-జనగాం రూ.80 చార్జీలుగా నిర్ణయిచండం జరిగిందన్నారు. సూర్యాపేట నుండి 8 గంటలకు బయలుదేరి 10 గంటలకు జనగాం చేరుకుంటుంది. జనగాం నుండి 8 గంటలకు బయలుదేరిన బస్సు 10 గంటలకు సూర్యాపేటకు చేరుకుంటుంది. ఇలా రెండు డిపోల నుండి రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులను ఒకే సమయంలో నడుపుతున్నట్లు తెలిపారు. ఈ ఎక్స్‌ప్రెస్ బస్సు సేవలను సద్వినియోగం చేసుకొని తొందరగా గమ్య స్థానాలకు చేరుకోవాలని కోరారు.

# 50 అడుగుల రహదారి ఆక్రమణపై మున్సిపల్ కమీషనర్‌కు వినతి



<u>నేరేడుచర్లటౌన్ జూలై 26 ప్రభాతవార్త</u>

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో శ్రీసరస్వతి శిశుమందిర్ ముందుగల 50 అడుగుల వెడల్పు రోడ్డుపై అక్రమ నిర్మా ణాన్ని తొలగించి రోడ్డును యధాతధంగా ఉండే విధంగా చర్యలు తీసుకొని రోడ్డును రెండువైపులా ప్రధాన రోడ్లకు అనుసంధానించి పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని బుధవారం 50 అడుగుల రహదారి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్థానిక మున్సిపాల్టీ 50 ఫీట్ల రోడ్డు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 2, 3, 10, 11 వార్డులకు ప్రధాన రహదారి 50 అడుగుల రోడ్డు. ఈ రోడ్ మా నివాసాలకు, రైతుల వ్యవసాయ భూములకు రాకపోకలు సాగిస్తుంటారు. 30 ఏళ్ల క్రితం పట్టణ ప్రజల మెరుగైన రవాణా సౌకర్యం కొరకు పట్టణంలో ప్రధాన రహదారికి సమాంతరంగా బైపాస్ రోడ్డుగా అప్పటి పాలకవర్గం ముందుచూపుతో ఏర్పాటు చేసింది. కానీ తదనంతరం రోడ్డు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. ఇదే అదనుగా కొంతకాలం క్రితం కొందరు నకిలీ ధృవపత్రాలు సృష్టించి రోడ్డు కబ్జాకు పాల్పడి నడి రోడ్డుపై ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణానికి పూనుకున్నారు. అడ్డుగా ఉందని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ప్రభుత్వ బోరింగ్‌ను సైతం ఎవరికి తెలియకుండా రాత్రికి రాత్రే తొలగించి, 50అడుగుల రోడ్డులో 30అడుగుల మేర ఆక్రమించి ఒక్క పూటలోనే ఇల్లు బేస్‌మెంట్ 4 అడుగుల ఎత్తుకట్టి రోడ్డుకు అడ్డంగా నిర్మించారు. అధికారులకు, శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డికి ఫిర్యాదు చేయగా అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయించినట్లు, కానీ అక్రమ కట్టడం తొలగించక సమస్య అలాగే ఉంది. రోడ్డు అభివృద్ధి జరగడం లేదు. ఈ రహదారి గుం డానే ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు హాస్టల్స్‌కు దారి, పాత నేరేడుచర్ల, శివాజీనగర్, విద్యానగర్, 4వార్డులపింఛనార్థులు వెళ్లుటకు ప్రధాన రహదారి, ఇంకా శ్రీసరస్వతి శిశుమందిర్ విద్యాసంస్థ, దేవాలయాలకు, చర్చి, మసీదులకు, ఇతర కాలనీలకు, వ్యవసాయ భూములకు వెళ్లుటకు ఇదే ప్రధాన రహదారిగా ఉపయోగపడుతుంది. పట్టణంలో ట్రాఫిక్ రద్దీ నివారణ తదితర ప్రయోజనాల కోసం ఈ రోడ్డును అభివృద్ధి చేయాలని స్థానిక పెద్దలు, ప్రజలు కోరుతూ మున్సిపాల్టీవారికి విజ్ఞాపనలు సైతం చేశారు. కానీ తగిన చర్యలు తీసుకోవడం లేదు. ప్రస్తుతం కబ్జాలను అరికట్టి రహదారిని అభివృద్ధి చేయాలని వినతిపత్రంలో కోరారు.

# ఖరీఫ్ సాగుకు అనుకూలం

<u>నేరేడుచర్లటౌన్ జూలై 26 ప్రభాతవార్త</u>

నేరేడుచర్ల పట్టణం, మండలంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షం కురుస్తుంది. ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభంలో వర్షాభావ పరిస్థితుల వలన వర్షాలు కురవకపోవడం, సాగర్ ప్రాజెక్ట్‌లో నీరు లేకపోవడం వలన ఖరీఫ్ సాగుపై ఆయకట్టు రైతులు సందిగ్ధంగా ఉండగా, వ్యవసాయ బావులు, బోర్ల వసతి ఉన్న రైతులు నారుమళ్లు పెంచడం, ఖరీఫ్ సాగుకు వడ్లు చల్లడం చేశారు. వర్షాభావ పరిస్థితుల వలన నారుమడులకు నీరందకపోవడం, చల్లిన విత్తనాలకు నీరందకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులకు ఖరీఫ్ సాగుపై ఆశలు చిగురిస్తున్నాయి. మండలంలో నేడు 20.4 వర్షపాతం నమోదైంది. ఖరీఫ్ సాగుకు ఈ వర్షాలు దోహదపడుతుండగా ఎడతెరిపి లేకుండా నిరంతరంగా వర్షాలు కురుస్తుండటం వలన ప్రజలు గృహాల నుండి బయటకు రాలేకపోతున్నారు. దీంతో వ్యాపార సంస్థలు వెలవెలబోతున్నాయి. వీధులలో జన సంచారంలేక బోసిపోతున్నాయి. ప్రభుత్వం రెండురోజులపాటు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించింది. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ భారీ వర్షం కురవకపోవడంతో వీధులన్నీ బురదమయంతో నిండిపోయాయి.

# సిమెంట్ పరిశ్రమలో కార్మికుల ఆందోళన

**మృతుని కుటుంబానికి పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం అందజేస్తాం**

<u>మేళ్ళచెరువు జూలై 26 ప్రభాతవార్త</u>



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ పరిశ్రమలో మంగళవారం జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెం దగా, ముగ్గురు గాయపడ్డారు. మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు కొంతమంది ఉత్తరప్రదే శ్, బీహార్‌కు చెందిన కార్మికులు బుధవారం ఆందోళన, ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎ స్‌పి ప్రకాష్‌యాదవ్, ఆగా కా ంట్రాక్టర్ ప్రతినిధులు, పరిశ్రమ అధికారులు మృతుని కుటుంబసభ్యులతో, కార్మికు లతో చర్చించారు. మృతుని కుటుంబానికి పెద్ద మొత్తంలోనే ఆర్థిక సహాయం అందించి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తదుపరి ఆందోళన విరమించి కార్మికులంతా అక్కడ నుంచి వెళ్లిపోయారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకొని పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని పరిశ్రమ యాజమాన్యం, ఆగా కాంట్రాక్టర్ ప్రతినిధులు, అధికారులు కార్మికులకు హామీ ఇవ్వడంతో ప్రశాంత వాతావరణం ఏర్పడింది. నిన్నటి ప్రమాదంలో గాయపడ్డ ముగ్గురిలో ఒకరు పూర్తిగా ఆరోగ్యంతో తిరిగి వచ్చారు. మిగతా ఇద్దరు గాయపడ్డవారికి వైద్య సహాయం సక్రమంగా అందుతుంది. గాయపడ్డవారు కూడా క్షేమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# వేతనాలు పెంచే వరకు సమ్మె విరమించేది లేదు

<u>నల్లగొండటౌన్ జూలై 26 ప్రభాతవార్త</u>



గ్రామ పంచాయితీ కార్మికులకు జివో.నెం.60 ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేసే వరకు సమ్మె విరమించేది లేదని గ్రామ పంచాయితీ కార్మికసంఘాల జెఏసి జిల్లా చైర్మన్ చినపాక లక్ష్మినారాయణ తెలిపారు. బు ధవారం సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మెకు మద్దతుగా సిఐటియు అ నుబంధ సంఘాల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహం నుండి ఎంపిడివో కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మె శిబిరం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో వివిధ విభాగాలలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందించకపోవడంతో తప్పని పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూలై 27న కలెక్టరేట్ల ముట్టడి నిర్వహిస్తున్నామని కార్మిక వర్గం సమరశీలంగా పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ హమాలీ వర్కర్స్‌ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ గత 21రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. గ్రామ పంచాయితీ కార్మికుల పోరాటానికి సిఐటియు అనుబంధ రంగాలన్నీ ప్రత్యక్షంగా పాల్గొని మద్దతు తెలుపుతామన్నారు. సిఐటియు అనుబంధ రంగాలు ఆల్ హమాలీ వర్కర్స్‌ఫెడరేషన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకెపి వివోఏలు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ నాయకులు సమ్మె శిబిరానికి వచ్చి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలె సత్యనారాయణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అద్దంకి నరసింహ, పట్టణ అధ్యక్షులు సాగర్ల మల్లయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆవురేష్ మారయ్య, జెఏసి జిల్లా ప్రదాన కార్యదర్శి పోతెపాక వినోద్‌కుమార్, నేతకాని సతీష్, జూకటి మురళి, కొండ రాములమ్మ, యాదయ్య, పోలీస్ సైదులు, కాశి, మల్లా రాములు, ఇరిగి ఎల్లేష్, పొట్టపంగి సైదులు, దున్న అనిల్, పోలె నాగమణి, రేణుక, కళావతి తదితరులు పాల్గొన్నారు.




# నూతన బిటీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రద్ధ చూపాలి

<u>తిరుమలగిరి 26 ప్రభాతవార్త</u>



నూతన బిటీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రద్ధ చూపాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని కోట్యా నాయక్ తండా గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన గుల్ల బండ తండా గ్రామానికి వెళ్లడానికి బిటీ రోడ్డు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని వెంటనే బిటీ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానికులతో కలిసి బురదమయంగా మారిన రహదారిలో నాట్లు వేస్తూ పొర్లు దడాలు పెడుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తోమ్మిది సంవత్సరాలు దాటిన ఇంకా తండాలకు బిటీ రోడ్లు లేకపోవడం దారుణమని అన్నారు. ఎన్నోసార్లు ప్రజలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తమ బాధలు చెప్పుకున్న పట్టించుకోకపోవడం సబబు కాదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బిటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ చైర్మెన్ దాచేపల్లి వీరశేఖరయ్య, మైనార్టీ సెల్ చైర్మెన్ హాఫీజ్, ఎస్టీ సెల్ చైర్మెన్ ప్రేమ్‌ప్రసాద్, గుండెపురి ఎంపిటిసి జమ్మిలాల్, స్థానిక సర్పంచ్ హైమావతి రామోజీ, కౌన్సిలర్ భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షులు నాగేందర్, జలాల్‌పురం గ్రామశాఖ అధ్యక్షులు దాచేపల్లి శ్రీను, వార్డు మెంబర్ వెంకన్న, ప్రభాకర్, సోమయ్య, అంజయ్య, సురేష్, వెంకన్న, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రవి నాయక్, నాగరాజు, శ్రీను నాయక్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

<u>తిరుమలగిరి 26 ప్రభాతవార్త</u>



తిరుమలగిరి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యశోద హాస్పటల్స్ మలక్‌పేట హైదరాబాదు వారి ఆధ్వర్యంలో బుధవారం మండల ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ప్రైవేట్ సంస్థ వారు ఉచిత వైద్య సేవలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరంలో గుండె సంబంధిత సమస్యలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, ఎముకల వైద్యం, జనరల్ ఫిజిషన్ ద్వారా షుగర్, బి.పి పరీక్షలు, ఈసిజి నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, డాక్టర్లు సోయబ్, ప్రత్యూష, రత్నమాల, సిహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను ఆపివేయాలి

<u>నాగారం 26 ప్రభాతవార్త</u>

నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుండి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను ఆపేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. బుధవారం బిక్కేరు వాగును సందర్శించి మాట్లాడుతూ ఇసుక తీయడం వల్ల భూగర్భ జలాలు దెబ్బతింటాయని అన్నారు. భవిష్యత్తులో భూగర్భ జలాలకు ఆటంకం కలగకుండా రైతులకు నష్టం జరగకుండా ఉండాలంటే ఇసుక రవాణాను ఆపేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కదారి సందీప్, మధు, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# అంతంపేట గ్రామస్తులు డిపీవోకు ఫిర్యాధు

**మర్రిగూడ, జూలై 26 ప్రభాతవార్త**

అంతంపేట గ్రామపంచాయితీ పరిధిలోని ఊరబావి పూడ్చివేత భూమిలో కొందరు అక్రమంగా ఇళ్లు నిర్మిస్తున్నారని సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా పంచాయితీ అధికారికి గ్రామానికి చెందిన ఎంపిటిసి, మాజీ ఉపసర్పంచ్ అయితరాజు హనుమంతుతో సహా పలువురు గ్రామస్తులు బుధవారం ఫిర్యాధు చేశారు. గత ఏడు సంవత్సరాలుగా గ్రామ కంఠం పరిధిలో ఉన్న భూమిని అక్రమంగా ఇళ్ల నిర్మాణంపై ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. ఈ విషయంపై గ్రామ కార్యదర్శి గీతను ప్రభాతవార్త వివరణ కోరగా సదరు వ్యక్తి పూసపాటి శంకరప్ప, భద్రప్ప, శేఖరప్పలకు సంబంధించి ఆధారాలు పూర్తిగా ఉన్నాయని ఆమె తెలిపారు. 2021, ఆగస్టు 12వ తేదీన ఆ గ్రామస్తులు 102 మందితో సహా ఐదుగురు వార్డు సభ్యుల తీర్మానం కూడా గ్రామ పంచాయితీలో నమోదైనట్లు తెలిపారు. అంతకు ముందు 2013లో యజమాని ధృవీకరణ పత్రాన్ని పొంది 2022లో రిజిస్ట్రేషన్ కూడా చటపరంగా చేయించుకున్నట్లు సదరు పూసపాటి శంకరప్ప వివరించారు. 2022, జనవరి 10న నిర్మాణ అనుమతి కోసం గ్రామపంచాయితీలో నమోదైనట్లు తెలిపారు. గతంలో సర్పంచ్ రాచమళ్ల నరేందర్‌రెడ్డి రూ. 810 ఇంటి పన్ను చెల్లించుకుని అట్టి భూమిపై తీర్మానాన్ని కూడా వారు ముగ్గురు హక్కుదారులుగా ఇచ్చినట్లు వివరణ ఇచ్చారు. అంతే కాకుండా ప్రస్తుతం సర్పంచ్ మాదగోని శేఖర్‌గౌడ్‌ను వివరణ కోరగా గ్రామస్తుల విన్నపం మేరకు వార్డు సభ్యులతో సహా ఆ ముగ్గురికి గ్రామపంచాయితీ తరపున తీర్మానం అందజేసినట్లు తెలిపారు. ఏది ఏమైనా సదరు ముగ్గురు వ్యక్తుల ఇళ్ల నిర్మాణం కోసం అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు అందజేసిన గ్రామపంచాయితీ తీర్మానం అధికారుల ధృవీకరణ పత్రాలే ఆ ముగ్గురు కుటుంబ సభ్యులకు ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి అర్హులుగా ఉన్నారని చెప్పకనే చెప్పవచ్చునేది కొసమెరుపు.

# భారీ వర్షాల నేపధ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## ....ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు చేపట్టాలి

..... బిల్యానాయక్

**దేవరకొండ,26,జులై,ప్రభాతవార్త:**



ఎడతెరిపిలేకుండా కురుస్తున్నభారీ వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలుగకుడా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో తగు సహాయక చర్యలు చేపట్టాలని టిపిసిసి సభ్యులు, దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కేతావత్ బిల్యానాయక్ కోరారు.బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రావద్దని ,కరెంటు స్తంభాలకు, డ్రైనేజి గుంతలకు దూరంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో రెడ్ ఎలర్ట్ ప్రకటించిన నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగాఉండాలన్నారు. వ్యవసాయ దారులు వ్యవసాయ బావులవద్ద, మోటార్ల వద్ద జాగ్రత్తలు పాటించాలన్నారు. భారీ వర్షాల నేపధ్యంలో ఇండ్లు ధ్వసం అయ్యాయని ,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వారికి డబల్ బెడ్‌రూం ఇండ్లుకేటాయించాలని కోరారు. గ్రామాలలో పట్టణాలలో నాలాలు పొంగి పొర్లుతున్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు ఉండాలని సూచించారు.ఈ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. గ్రామాలలో విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి ,ముందస్తు సమాచారం అందించాలన్నారు. గ్రామా లలో అందుబాటులో ఉన్న కాంగ్రెస్ నాయకులు, ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.

# శిలాఫలకానికే పరిమితమైన కెజిబివి భవన నిర్మాణం

## వేములపల్లికి చేరుకున్న ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర

**వేములపల్లి, జులై 26 ప్రభాతవార్త**



భారత విద్యార్థి ఫెడరేషన్, ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సంఘర్షణ సైకిల్ యాత్ర బుధవారం వేములపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపి స్వాగతం పలికారు. ఈసందర్భంగా వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధనిశశిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడులను కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న సైకిల్ యాత్ర బృందం దృష్టికి వచ్చిన సమస్యలన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించి పరిష్కారమార్గం చూపాలన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు సొంత భవనంలేక 300మంది పేద విద్యార్థినిలు అరకొర సౌకర్యాలతో ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర మంత్రులు శిలాఫలకం వేసి కొబ్బరి కాయకలు కొట్టడంతోనే పరిమితం చేశారన్నారు. ఇప్పటివరకు కెజిబివి పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరం అవు తున్నారన్నారు. మండలానికి మండల విద్యాధికారి లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించాల్సిన మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించకుండా పాఠశాల హెడ్మాస్టర్లు విద్యార్థులకు రావాల్సిన మెనూను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శులు సైదానాయక్, లక్ష్మణ్ నాయక్; వెంకటేశ్, రమేష్; జగన్ వీరన్న, సంపత్ సాయి చందు, నవదీప్ ఉన్నారు. యాత్ర బృందానికి స్వాగతం పలికిన వారిలో ఎంపిటిసి చల్లబొట్ల చైతన్య, సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను, నాయకులు వడ్డెగాని సైదులు, రేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, ఇబ్బందులు పడుతున్న రైతులు

**మాడ్గులపల్లి, జులై 26 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెబుతుండగా క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆశయం అమలు కాకపోగా అబాసుపాలు కావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మాడ్గులపల్లి మండలంలోని అగామోత్కూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బొమ్మకల్ ఫీడర్ ఛానల్‌కు 24గంటలు సింగిల్ ఫేజ్ 4నుంచి 6గంటలు మాత్రమే త్రీఫేజ్ కరెంటు వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో విద్యుత్ బోరుబావుల కింద సాగుచేసిన వ్యవసాయం నత్తనడకన నేర్పినట్లుగా కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా విషయమై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న రైతుల గోడు వినేవారే లేరని విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బొమ్మకల్లు ఫీడర్ ఛానల్ పరిధిలోని అగామోత్కూర్, భీమనపల్లి, బొమ్మకల్లు గ్రామాలకు చెందిన రైతులు ఈనెల 12న సబ్‌స్టేషన్‌ను ముట్టడించి నిరసన వ్యక్తంచేసిన అధికారుల్లో, విద్యుత్ సరఫరాలో మార్పు కనిపించడం లేదని బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మకంటి నర్సింహగౌడ్, బీమనపల్లి మాజీ సర్పంచ్ కండిమల్ల మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు వేసిన నారుమళ్లు పెరిగి నాట్లు వేసే అవకాశం లేక ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.




# కమీషనర్‌కు వినతి పత్రం అందజేత

**చండూరు,26,జులై,ప్రభాతవార్త:**



మైనార్టీ లోన్ కార్పోరేషన్ లోన్‌లు మంజూరు చేయాలని బుధవారం మున్సిపల్ కమీషనర్‌కు చండూరు మున్సిపల్ కోప్షన్ ఎండి ముజిహిద్ వినతి పత్రం అందజేశారు. గతంలో లోన్‌ల విషయంలో అవకతవకలు జరిగాయని, ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా పారదర్శకంగా వ్యవహరించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎస్‌కె ఖలీల్, ఎండి యూనస్, ఎండి.రఫీ, జావే ద్, సత్తార్, వహీద్, బషీర్, సమీర్, గౌస్, సోహెల్,రఫీ, వజీద్, చాంద్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల విశ్వరూపం మహాసభ సన్నాహక సదస్సు విజయవంతం చేయండి

**తిప్పర్తి, జులై 26, ప్రభాతవార్త:**



ఎమ్మార్పిఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ ఎమ్మార్పిఎస్ నాయకుడు కత్తుల సందీప్( సన్నీ) మాదిగ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎంఎస్ఎఫ్ కో ఇంచార్జి వంగూరి బన్ని మాదిగ, కినెర విజ్ఞాన్ మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనకై ఆగస్టు రెండో వారంలో హైద్రాబాద్‌లో జరుగు మాదిగల విశ్వరూపం మహాసభను విజయవంతం చేయాలి వర్గీకరణ అంతిమ పోరాటంలో పార్టీలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇంచార్జీలు సాయి సందీప్, శ్రీను, సిహెచ్ శివ, నాని హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని వార్డులను అభివృద్ది చేసుకుందాం : మున్సిపల్ చైర్మన్ రాజు

**చౌటుప్పల్, జూలై 26 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని అన్ని వార్డులను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతోనే నిరంతరం పాటుపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని 7వ వార్డులోని సుంద రయ్య కాలనీ, శ్రీకృష్ణ కాలనీల్లో నూతనంగా నిర్మిస్తున్న అండం గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ భాస్కం రెడ్డి, కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కామిశెట్టి శైలజా భాస్కం గుప్తాలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీల్లో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. వార్డుల్లో నెలకొన్న మౌళిక సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సిసి రోడ్లను పూర్తి స్థాయిల్లో వేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో లక్కారం మాజీ సర్పంచు పాశం సంజయ్‌బాబు, గుండెబోయిన వెంకటేశం, కుక్కల నర్సింహా, గుండెబోయిన ఐలయ్య, రొండి నర్సింహా, దంటిక శంకర్, నూనె రామచంద్రయ్య, కాలనీ వాసులు, మహిళలు తదితరులున్నారు.



# జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆర్.వి. కర్ణన్

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్‌గా ఆర్.వి. కర్ణన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్.వి. కర్ణన్ నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్‌లో కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ.వి.యం.ల ప్రదర్శన కేంద్రంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్‌ను జిల్లా అధికారులు జెడ్‌పిసి ఈ.ఓ. ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డి.ఆర్.డి.ఓ కాళిందిని, డి.పి.ఓ విష్ణువర్ధన్ రెడ్డి, డి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు, డి.పి.ఆర్.ఓ.పి శ్రీనివాస్, ఎస్.సికార్పొరేషన్ ఈ.డి.ఎల్. శ్రీనివాస్, గనులు, భూగర్భశాఖ ఏ.డి. వెంకటేశ్వర్‌రావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్



కార్యాలయ పరిపాలన అధికారి మోతీ లాల్, సిబ్బంది, జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా కలిసారు.

# పైసలిస్తేనే ఎంపిడిఓ కార్యాలయంలో పని

## లేదంటే..కొర్రీలు పెడుతున్న అధికారి

## ఇబ్బందులు పడుతున్న గ్రామ సర్పంచ్‌లు

**తుంగతుర్తి 26 ప్రభాతవార్త :** ఎంపిడిఓ కార్యాలయంలో సర్పంచ్‌లు చేసిన పనులకు చెక్కులు జనరేట్ కావాలంటే మ్యా మ్యాలు సమర్పించాల్సి ందే. లేదంటే కార్యాలయంలో ఉన్న కంప్యూటర్ లేనిపోని కొర్రీలు పెడుతూ సర్పంచ్‌లను ఇబ్బందులు గురిచేస్తున్న వైనం తుంగతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో నెలకొంది. కార్యాలయాన్ని పర్యవేక్షించాల్సి న ఎంపిడిఓ సైతం కంప్యూటర్ ఆపరేటర్ చేస్తున్న పనులను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయంలో జరుగుతున్న విషయాలు సైతం ఉన్నతాధికారులకు విన్నవించిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడని సర్పంచ్‌లు ఆవేదన చెందుతున్నారు. దీంతో ఓ గ్రామ సర్పంచ్ విసుగు చెంది ప్రజావాణిలో సంబంధిత వ్యక్తిపై ఫిర్యాదు చేశారు. గ్రామానికి ప్రథమ పౌరుడుతో పాటు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న తమకు చేసిన పనులకు బిల్లులు చెక్కులు జనరేట్ కావాలంటే పైసలు ఇవ్వనిదే పని జరగడం లేదని సర్పంచ్‌లు ఆరోపిస్తున్నారు. జనన, మరణ ధృవీకరణ పత్రాలు కావాలంటే మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకున్న అనంతరం అట్టి వివరాలు కార్యాలయంలో ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ లాగిన్‌లోకి వస్తుందని తెలిపారు. సర్టిఫికెట్లకు



ఎంపిడిఓ కార్యాలయం

సైతం రూ.3000 సమర్పిస్తేనే పనులు జరుగుతున్నాయని సర్పంచ్‌లు ఆరోపిస్తున్నారు. అంతేకాక పిఎంఎఫ్ఎస్ ద్వారా కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో ఇస్తున్న నిధులు సైతం సర్పంచ్ మరియు ఉప సర్పంచ్‌ల డిజిటల్ కీలను కంప్యూటర్ ఆపరేటర్ దగ్గరే పెట్టుకోని సర్పంచ్‌లకు తెలియకుండా ట్రాక్టర్ ఈఎంఐలు, కరెంట్ బిల్లులు, వర్కర్ల జీతాలు సర్పంచ్‌కు తెలియకుండానే నిధులను వాడుతున్నారు. డిజిటల్ కీలు దగ్గర నా దగ్గర లేవంటూ చెబుతున్నాడని ఆరోపించారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు కావాలంటే కార్యాలయంలో డబ్బులు ఇస్తేనే పని జరుగుతుందని సర్పంచ్‌లు ఆరోపిస్తున్నారు. పైగా వీటిపై నిలదీసి అడిగితే సంబంధిత అధికారి ఉప సర్పంచ్‌లకు ఫోన్ చేసి మీ సర్పంచ్ గ్రామపంచాయతీ నిధుల నుండి ఎన్ని డబ్బులు డ్రా చేశాడో తెలుసా మీ గ్రామంలో అభివృద్ధి జరిగిందా అంటూ లేనిపోని చాడీలు చెబుతూ సర్పంచ్‌లను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు ఏకమై గ్రామాన్ని అభివృద్ధి చేస్తుంటే సర్పంచ్ ఉప సర్పంచ్ మధ్య లేనిపోని తగాదాలు పెడుతూ అధికారులు ఆనందాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. ప్రజలతో ఎన్నికై గ్రామ అభివృద్ధి కోసం పాటు పడుతున్న తమను కార్యాలయ సిబ్బంది ఇబ్బందులు పెడుతూ మాపై పెత్తనం చెలాయించేది ఏంటని సర్పంచ్‌లు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నదాధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని మండల సర్పంచ్‌లు కోరుతున్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్‌లు

**ఎంపిడిఓ వివరణ :** ఈ విషయంపై ఎంపిడిఓ భీమ్‌సింగ్ నాయక్‌ను వివరణ కోరగా పైసలిస్తేనే పని జరుగుతుంది అనే విషయం ఇంతవరకు తన దృష్టికి రాలేదని తెలిపారు. గ్రామ సర్పంచ్ కంప్యూటర్ ఆపరేటర్‌పై ఆరోపణలు చేస్తే ఆపరేటర్‌ను పిలిచి మందలించానని తెలిపారు. కార్యాలయంలో ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకరావాలని కోరారు.

# తహసీల్దారా... అధికార పార్టీకి తావబేదారా..

## గులాబి పార్టీకి ఏజెంట్‌గా మారిన చింతపల్లి తహసీల్దార్

## మండల కేంద్రంలో అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకులు

## జిల్లా కలెక్టర్ ఆదేశాలు సైతం బేఖాతరు

## బృహత్ పల్లె ప్రకృతి వనానికి నోచుకోని చింతపల్లి

## ప్రతి పక్షపార్టీ సర్పంచ్ కావడమే పాపమా..

## చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి ఆవేధన



**చింతపల్లి, 26, జులై, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి పల్లెల్లో పచ్చదనంతపాటు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా ప్రతి గ్రామానికి పల్లె ప్రకృతివనాన్ని ఏర్పాటు చేసింది.దానితో పాటు కొన్ని గ్రామాలలో బృహత్ పల్లె ప్రకృతివనాలను ఏర్పాటు చేయాలని భావించింది.కానీ నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని చింతపల్లి మండల కేంద్రంలో మాత్రం ప్రభుత్వం వరమిచ్చినా తహసీల్దార్ కరుణించని చందంగా బృహత్ పల్లె ప్రకృతివనం పరిస్థితి తయారయ్యిందని చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి(కాంగ్రెస్)ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.చింతపల్లి మండల కేంద్రంలో బృహత్ పల్లెప్రకృతివనం కోసం గ్రామంలోని 155 సర్వే నెంబర్లో 5ఎకరాల ప్రభుత్వ భూమిని ఆనాటి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ కేటాయించి,అందులో బృహత్ పల్లె ప్రకృతివనం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కానీ కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ చింతపల్లి తహసీల్దార్ విశాలాక్షి అధికార పార్టీకి తాబేదారుగా పనిచేస్తూ ప్రభుత్వం కేటాయించిన భూమిని గ్రామ పంచాయితీ పాలకులకు అప్పగించకుండా జాప్యం చేస్తూ,ఆ భూమిని కబ్జాచేసిన వారికి అండగాఉంటూ, ఏండ్లు గడుస్తున్నా పట్టించుకోకుండా అధికార పార్టీ నేతలకు ఊడిగం చేస్తుందని, వారిచ్చే ప్రలోభాలాకు లోనై గ్రామాభివృద్ధికి అడ్డంకిగా మారారని ఆరోపించారు.ఇప్పటివరకు సుమారు 20వేల రూపాయలు వెచ్చించి అక్కడ పనులు చేశామని,ఈ వివాదం వల్లనే పల్లెప్రకృతి పనులు నిలిచిపోయాయని చెప్పినా తహసీల్దార్ చెవిన పెట్టకుండా ఆ భూమిలో కబ్జాలో ఉన్నవారికి మద్దతు ఇస్తూ ,అధికార పార్టీకి కొమ్ము కాస్తూ చింతపల్లి గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతివనం లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షపార్టీకి చెందిన సర్పంచ్‌ను కాబట్టే కావాలనే స్థానిక అధికార పార్టీ నాయకులు తహసీల్దార్‌ను చెప్పుచేతల్లో పెట్టుకుని చింతపల్లి అభివృద్ధిని అడ్డుకుంటూ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తూ చింతపల్లి అభివృద్ధికి అడ్డంకిగా మారిన తహసీల్దార్ విశాలాక్షిపై ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుని ,చింతపల్లిలో పల్లెప్రకృతివనం ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పి కె.అపూర్వరావు



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. వర్షం వల్ల ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది కావున పరిమిత వేగంతో నడపాలి, అతివేగం వల్ల వాహనాలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. చెట్ల కింద పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు అలాగే వ్యవసాయ పనులకు వెళ్ళే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్స్ ముట్టుకోరాదని కోరారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు,నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదన్నారు. నది నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్ళవద్దని తెలిపారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దని చెప్పారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్ళాలని పోలీసు శాఖ ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉంటుందని అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కాల్ చేయాలని కోరింది.

# కోఆపరేటివ్ బ్యాంకుల పనితీరు భేష్: మంత్రి జగదీష్‌రెడ్డి



**చిట్యాల, జూలై 26 ప్రభాతవార్త :** రైతాంగానికి సేవలు అందించడంలో కోఆపరేటివ్ బ్యాంకుల పనితీరు భేష్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కోఆపరేటివ్ బ్యాంకును ఆయన జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలతో కలిసి బుధవారం ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిన తరహాలోనే కోఆపరేటివ్ రంగం అద్భుతమైన ఫలితాలు సాధించిందన్నారు. అంతకు ముందు కరీంనగర్ జిల్లాలోని ముల్కనూరు లాంటి సహకార సంఘాలు వేళ్ల మీద లెక్కించేవిగా ఉండేవన్నారు. తదనంతరం రైతాంగంలో గణనీయమైన మార్పులు సంభవించడంతో వ్యవసాయ రంగానికి సహకార రంగం సేవలు కీలకయంగా మారాయన్నారు. విత్తనాలు, ఎరువుల విక్రయాలతో పాటు ధాన్యం కొనుగోళ్లలో సహకార సంఘాలు అద్భుతమైన సేవలు అందిస్తుందన్నారు. అదే సమయంలో సహకార సంఘాలు ఇతర ఆహార ఉత్పత్తుల అమ్మకాలు, కొనుగోళ్లలో చేపట్టాలని సూచించారు. యావత్ రైతాంగం సహకార సంఘాలలో విధిగా సభ్యత్వం పొంది ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సహకార సంఘం అభివృద్ధిలో ఉండడానికి డిసిసిబి చైర్మన్‌గా పాత్ర కీలకంగా ఉందన్నారు. సహకార రంగంలో ఆయన గడించిన అనుభవం అభివృద్ధికి తోడైందని ఆయన ప్రశంసించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నూతనంగా మరో ఆరు కోపరేటివ్ బ్యాంకులు ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. డీసీసీబి చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర మ్రన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి, ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సింగిల్‌విండో చైర్మన్ సుంకరి మల్లేష్‌గౌడ్, వైస్ చైర్మన్ మెండే సైదులు, కౌన్సిలర్లు పందిరి గీత రమేష్, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, నాయకులు గుండెబోయిన సైదులు, సిలివేరు శేఖర్, శీలా సత్యనారాయణ, జయారపు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి

## శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జూలై 26 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యు లు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని జలాల్‌పురం గ్రామానికి చెందిన ముత్తినేని పెద్ద నర్సయ్య ఇటీవల మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతనం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానూభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ చైర్మెన్ దాచేపల్లి వీరశేఖరయ్య, మైనార్టీ సెల్ చైర్మెన్ హాఫీజ్, ఎస్టీ సెల్ చైర్మెన్ ప్రేమ్‌ప్రసాద్, గుండెపురి ఎంపిటిసి జమ్మిలాల్, కౌన్సిలర్ భాస్కర్, జలాల్‌పురం గ్రామశాఖ అధ్యక్షులు దాచేపల్లి శ్రీను, వార్డు మెంబర్ వెంకన్న, ప్రభాకర్, సోమయ్య, అంజయ్య, సురేష్, వెంకన్న, నాగరాజు, మండల కాంగ్రెస్ నాయకులు రామోజీ, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో శాంతిభద్రతలు నెలకొల్పాలి

**పెన్‌పహాడ్, జూలై 26 ప్రభాతవార్త**

మణిపూర్‌లో మహిళలపై అత్యాచారానికి పాల్పడి వివస్త్రను చేసి ఊరేగించిన దుర్ఘటన భారత ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మామిడి వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్ ఘటన అమానుషమని యావత్ భారత సమాజం తలదించుకునేలా అల్లరి మూకలు ప్రవర్తించడం సిగ్గుచేటని, ప్రతి పౌరుడు దీన్ని తీవ్రంగా ఖండించాలని ఆ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని, మణిపూర్‌లో 80 రోజులుగా హింసకాండ జరుగుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దానిని నియంత్రించకుండా చోద్యం చూస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం మణిపూర్‌లో అల్లర్లకు పాల్పడిన వారిపై ఉక్కుపాదం మోపి శాంతిని నెలకొల్పాలని అదే విధంగా భాదిత మహిళా కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

# సంక్షేమ పథకాలు వద్దు, మేమెంతో మాకంత రాజకీయ వాటా కావాలి

**సూర్యాపేట టౌన్, ప్రభాతవార్త,**

మా బహుజనులకు సంక్షేమ పథకాలు వద్దు, మేమెంతో మాకంతా రాజకీయ వాటా కావాలని జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ళ జనార్దన్ యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆ పార్టీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాసన సభ స్థానాలు 119 ఉంటే బిసిలు 22 మంది అభ్యర్థులు చట్టసభలోకి పోవడం మీకు న్యాయంగా ఉందా అని ప్రశ్నించారు. ప్రతి జాతీయ, ప్రాంతీయ పార్టీలు బిసిలకు 60 శాసన సభ సీట్లు కేటాయించాలని లేని యెడల జనరల్‌లో ఉన్న 88 స్థానాల్లో బిసిలు పోటీ చేస్తారని, వారి ఓట్లు వారు వేసుకొని చట్టసభలలో అడుగుపెడుతారని తెలిపారు. రాజకీయంగా అణిచివేస్తున్న వ్యక్తులను ఓటు అనే ఆయుదాంతో దెబ్బ కొట్టాలని బిసిలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు వెంకటేష్ నాయక్, పల్లేటి రమేష్, మదుకర్, పరాల సాయి, లింగస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వాడి వేడిగా సాగిన సర్వసభ్య సమావేశం

**మునుగోడు జూలై 26 ప్రభాతవార్త**

మండలంలోని వివిధ శాఖల అధికారులు నిర్వహిస్తున్న పనితీరుపై ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ అసహనం వ్య క్తం చేశారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించిన మండలసర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది. అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఎంపిపి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం ప్రారంభంలోనే కిష్టాపుర ం గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ రద్దు చేయాలని డిమా ండ్ చేస్తూ ప్రజా ప్రతినిధులు ప ్లకార్డులతో పోడియంపై బైఠాయించి నిరసన తెలియజేశారు. వసతిగృహాలలో మౌలిక వసతులు అందక విద్యార్థినిలు తీవ్ర ఇబ ్బందులకు గురవుతున్నారని, వార్డెన్లు తమ తీరు మార్చుకోవాలని ఎంపిపి, ఎంపిడివో ఆర్.భాస్కర్ ఆగ్రహ ం వ్యక్తం చేశారు. వసతి గృహాలలోని విదా ్యర్థినీ విద్యార్థులకు నాణ్యమైన బి య్యం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటానని డిప్యూటీ తహసిల్దార్ నేలపట్ల రమేష్ తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు మొక్కల సంరక్షణకు అదిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మొక ్కలు నాటడం, వాటిని సంరక్షించడంలో ప్రజలు భాగస్వామ్యం అయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సుప్రీంకోర్టు సూచించిన మార్గ నిర్దేశకాల ప్రకారం వ్యర్ధ పదార్థాలను తగలబెట్టే విధానానికి వందశాతం స్వస్తి పలకాలన్నారు. ప్లాస్టిక్ రహితంగా ప్రజలు జీవన విధానాన్ని కొనసాగించాలన్నారు. మునుగోడు పెద్ద చెరువు కబ్జా కోరల నుండి కాపాడాలని, అలుగు నీరు వెళ్లే విదంగా నక్ష కాలువను ్గర్తించేలా ఐబి అధికారులు చర్యలు తీసుకోవాలని సభ దృష్టికి మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు తీసుకువచ్చారు. మునుగోడు పెద్ద చెరువుకట ్ట బలహీనంగా తయారైందని సకాలంలో స్పందించకపోతే పెను ప్రమాదం సంభవిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వారం రోజుల్లో మండలంలో గొర్రెల యూనిట్ల లబ్దిదారులకు గొర్రెలను అందజేయనున్నట్లు మండల వెటర్నరీ డాక్టర్ వెంకన్న తెలిపారు. మండలవ్యాప్తంగా పలు గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకొచా ్చరు. ఆర్ అండ్‌బి అధికారులు గత మూడు సంవత్సరాలుగా చండూర్ రోడ్డులో మురికి కాలువ నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని సభ దృష్టికి తీసుకు వచా ్చరు. అనంతరం రాష్ట ్ట స్థాయిలో అవార్డ్ పొందిన కొరటకల్ గ్రామ సర ్పంచ్ వల్లూరి పద్మ లింగయ ్య, ఎంపిటిసి మిర్యాల లక్ష్మమ్మ బీరప్పలను ఎంపిపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర ్పంచ్‌లు, మండల అధికారులు పాల్గొన్నారు.

# మణిపూర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలి

## మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి

**నేరేడుచర్లటౌన్ జూలై 26 ప్రభాతవార్త**



మణిపూర్‌లో గిరిజన మహిళను నగ్నంగా ఊరేగించిన సంఘటనలో మణిపూర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ పార్టీ, అనుబంధ మహిళ సమా ఖ్య ఆధ్వర్యంలో నేరేడుచర్లలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సందర్భంగా మాట్లాడుతూ దేశంలో శాంతి, సుస్థిరత ఏర్పడాలంటే కేంద్రంలోను, మణిపూర్ రాష్ట ్టంలోను అధికారంలో ఉన ్న బిజెపి గద్దె దించాలని, బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద సిద్ధాంతాలను అనుసరిస్తూ కులాలతో, మతాలతో రాజకీయాలు చేస్తున్నారని, మత వైషమ్యాలు రెచ్చగొట్టి జాతుల మద ్య, తెగల మద్య ద్వేషాలు రగిల్చి రాజకీయంగా పబ్బాలు గడుపుకోవాలని చూస్తు న్నారని, బిజెపి, ఆర్ఎస్ఎస్ సంస్థలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలు బయటకు రావాలని వారు పి లుపునిచ్చారు. నగ్నంగా మహిళలను ఊరేగించారని, లైంగిక దాడికి పాల్పడి హత్య చేయడాన్ని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని, జరిగిన సంఘటనల పట్ల చోద్య ం చూస్తున్న పోలీస్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లెందుల అరుణ, అయిల బాయమ్మ, ఉద్దోజు పద్మ, మంగ, చెరుకుపల్లి లక్ష్మమ్మ, తిరుపతమ్మ, సత్యవతి, నాగమణి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేని వర్షంతో పునరావాసానికి తరలింపు

**నేరేడుచర్లటౌన్ జూలై 26 ప్రభాతవార్త**



ఎడతెరిపి లేని వర్షంతో జిల్లా కలెక ్టర్ ఆదేశానుసారంతో నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో శిదిలావస్థ ఇండ్లలో నివసిస్తున్న వారిని గుర్తించి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో పాఠశాలలకు, గ్రామ పంచాయితీ భవనానికి తరలించారు. ఉమ్మడి జిల్లాలో రెడ్ అలర్ట్ ప్రకటించినందున ముందస్తుగా శిథిలమైన ఇండ్లను గుర్తించి ఇంకా మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు ఉన్నందున కల్లూరు గ్రామంలో గ్రామ పంచాయితీ సహకారంతో ఈ వర్షాలు తగ్గే వరకు వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్రామ పంచాయితీలో పాఠశాలలో పునరావాసం కల్పించడం జరిగింది. ఈ కార్య క్రమంలో గ్రామ ఎంపిటిసి నందిపాటి నాగవేణి గురవయ్య, కార్యదర్శి పద్మ, ఫీల్డ్ ఆఫీసర్ శోభన్‌బాబు, గ్రామ పంచాయితీ సిబ్బంది కృష్ణయ్య, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

# కక్షిదారులకు, న్యాయవాదులకు ఊరట

**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 26 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్‌ల ఫెడరేషన్ ప్రతినిధుల విజ్ఞాపన మేరకు బుధ, గురువారాలలో కక్షిదారులుగానీ, న్యాయవాదులు గానీ భారీ వర్షాల మూలంగా కోర్టుకు హాజరుకానట్లయితే ఎటువంటి ప్రతికూల ఆదేశాలుగానీ, నాన్ బెయిలబుల్ వారెంట్లుగానీ జారీ చేయవద్దంటూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సుజన బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు బార్ అసోసియేషన్ అద్యక్షులు సాముల రాంరెడ్డి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారుల, న్యాయవాదుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని న్యాయవాదుల విజ్ఞాపనను సమ్మతించినందుకు వారు హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 26 ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరు తమ ఇంటితోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర ్చన రవి అన్నారు. బుధవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో పురపాలక సంఘంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, రెయిన్‌కోట్ పంపిణీ చేశారు. ఈ కార ్యక్రమంలో కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, మేనేజర్ షేక్ యాకూబ్‌పాషా, సీనియర్ అసిస్టెంట్ రంగారావు, ఇంఛార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.అశోక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.